
GET THE LATEST UPDATES AND NEWS DIRECTLY THROUGH THE WHATSAPP
JOIN NOW
STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL

GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం – ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక
CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 103 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 గురువారం 26 జూన్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్



1959 - 2024
దివంగత షఫీఉల్లా ఖాన్
మాజీ మేనేజింగ్ ఎడిటర్

# కేసీఆర్ దమ్ముపై మాట్లాడే అర్హత రేవంత్‌కు లేదు : కవిత

**హైదరాబాద్,జూన్25 (సమయజ్యోతి):**




మాజీ సీఎం కేసీఆర్ దమ్ము గురించి మాట్లాడే అర్హత సీఎం రేవంత్‌రెడ్డికి లేదని.. ఆయన దమ్మేంటో కాంగ్రెస్ పెద్దలకు తెలుసునని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మహిళలకు రూ. 2500, పెన్షన్ల మొత్తం పెంపుపై ఎమ్మెల్సీ కవిత పోస్టు కార్డు ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. ఆరు గ్యారెంటీల అమలు, మహిళలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసంపై అసెంబ్లీలోనే చర్చిద్దామన్నారు. రేవంత్ రెడ్డి చంద్రబాబును పిలిచి హైదరాబాద్ బిర్యాని పెట్టి గోదావరి నీళ్లను గిఫ్ట్‌గా ఇచ్చారు. 2016లో పోలవరం, బనకచర్ల అంశమే లేదు. రేవంత్ రెడ్డికి అబద్ధాలు ఆడడం అలవాటైంది. గ్యారెంటీలు అమలు చేయకుండా ప్రజల దృష్టిని మళ్లించడం సరికాదు.

మిగతా 2 లో

## ఇరాన్ న్యూక్లియర్ వ్యవస్థను

# దెబ్బతీసాం

### కావాలనే కొందరు దీనిని తక్కువ చేసే యత్నం

### అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెల్లడి



**వాషింగ్టన్,జూన్25(సమయజ్యోతి):**

ఇరాన్‌పై జరిగిన అమెరికా వైమానిక దాడులు ఆ దేశ న్యూక్లియర్ సౌకర్యాలను పూర్తిగా ధ్వంసం చేశాయని డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నారు. కానీ పలు మీడియా నివేదికల నేపథ్యంలో ఇరాన్.. న్యూక్లియర్ కార్యక్రమాన్ని కొన్ని నెలలు మాత్రమే వాయిదా వేశాయని చెబుతున్నాయి. ఈ నివేదికలను ట్రంప్ నకిలీ వార్తలని తోసిపుచ్చారు. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఎ÷–లాట్‌ఫామ్‌లో ఒక పోస్ట్‌లో ఇలా పేర్కొన్నారు. ఈ వార్తలు ప్రచురించే సీఎన్ఎన్, న్యూయార్క్ టైమ్స్‌లు కలిసి ఈ చారిత్రక విజయవంతమైన సైనిక దాడిని చిన్నబుచ్చే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఇరాన్‌లోని న్యూక్లియర్ సౌకర్యాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ మీడియా సంస్థలు ప్రజల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నాయని ట్రంప్ తెలిపారు. వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ కూడా ఈ నివేదికలను పూర్తిగా తప్పు అని తిరస్కరించారు. ఈ నివేదికలు ట్రంప్‌ను అవమానించేందుకు చేసిన ప్రయత్నమని ఆమె అన్నారు. 14 లక్షల కిలోల బాంబులను ఖచ్చితంగా లక్ష్యంపై వేస్తే ఏమవుతుందో అందరికీ తెలుసని అన్నారు. డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (ఆఎం) నివేదిక ప్రకారం,

మిగతా 2 లో

## స్థానిక సంస్థల ఎన్నికలపై

# కీలకతీర్పు

### 90 రోజుల్లో పూర్తి చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు

**హైదరాబాద్,జూన్25 (సమయజ్యోతి):**



ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు కీలకతీర్పునిచ్చింది. 90 రోజుల్లో ఎన్నికలు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. 30 రోజులు సమయం కావాలని ప్రభుత్వం కోరింది.. ఎలక్షన్ కమిషన్ 60 రోజుల సమయం కోరింది. ఈ సందర్భంగా ప్రభుత్వం, ఎన్నికల సంఘం అభ్యర్థనలను పరిగణలోకి తీసుకున్న జస్టిస్ మాధవి బెంచ్ ధర్మాసనం మూడు నెలల్లో ఎన్నికలను నిర్వహించాలని ఆదేశాల్లో పేర్కొంది. ఇక, రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలను సకాలంలో నిర్వహించడం లేదంటూ దాదాపు ఆరు పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే. దీనిపై గత కొన్నాళ్లుగా వాదనలు కొనసాగుతున్నాయి. ఎన్నికల నిర్వహణపై నల్గొండ జిల్లా సర్పంచులు పిటిషన్లు వేశారు.

మిగతా 2 లో



## తెలంగాణలో విద్యావ్యవస్థ మరింత

# పటిష్టం

అదనపు కలెక్టర్లు పాఠశాలలను సందర్శించాలి

### కొత్తగా చేరుతున్న పిల్లలకు అనుగుణంగా సౌకర్యాల కల్పన

### అధికారులకు సూచించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూన్25(సమయజ్యోతి):**

తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విద్యను బలోపేతం చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నదని అన్నారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి 48 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని సీఎంకు అధికారులు వివరించారు. పెరిగిన విద్యార్థులకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

మిగతా 2 లో



## హైకోర్టు తీర్పు మేరకు స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

### ఇంతకాలం ఎన్నికలు దాటవేయడం సరికాదు

### బిజెపి ఎంపి డాక్టర్ లక్ష్మణ్ డిమాండ్

2 లో

**న్యూఢిల్లీ,జూన్25(సమయజ్యోతి):**



## మెట్రో విస్తరణపై కేంద్రం నిర్లక్ష్యం

### కేబినెట్‌లో చర్చించకపోవడం విచారకరం

### ఎన్నిమార్లు విన్నవించినా పట్టించుకోరా

### ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**న్యూఢిల్లీ,జూన్25(సమయజ్యోతి):**

హైదరాబాద్ మెట్రో ఫేజ్–2పై కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. అనేక పర్యాయాలు కేంద్ర మంత్రులను, ప్రధానిని కలిసి సిఎం విన్నవించినా ఆమోదం దక్కకపోవడం విచారకరమన్నారు. తాజాగా కేబినేట్‌లో ఈ అంశం చర్చించక పోవడం తెలంగాణకు తీరని అన్యాయమని భావిస్తున్నామని అన్నారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ముగ్గురు కేంద్ర మంత్రులను కలిశారు. కేంద్ర మంత్రులు కుమారస్వామి, పీయూష్ గోయల్, శ్రీపాద యశోనాయక్‌లను కలిసిన శ్రీధర్‌బాబు.. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలకు కేటాయించిన భూముల అంశంపై చర్చలు జరిపారు. సమస్యల పరిష్కారానికి కేంద్రం చొరవ చూపాలని కోరారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2పై కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు. దీనిపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రధాని, కేంద్రమంత్రిని కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. మెట్రోపై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం

# సమాజం నుంచి డ్రగ్స్‌ను దూరం చేయాలి

### తెలంగాణ ప్రభుత్వం అందుకు కట్టుబడి ఉంది






### పోలీసులు మరింత కఠినంగా వీటిని అణచివేయాలి

### యాంటీ డ్రగ్స్ డే ర్యాలీలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,జూన్25(సమయజ్యోతి):**

డ్రగ్స్ నుంచి భవిష్యత్‌లో సమాజాన్ని కాపాడటానికి తెలంగాణ ప్రభుత్వం సంకల్పం తీసుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మాదక ద్రవ్యాల కేసులు వస్తే కఠినంగా వ్యవహరించాల్సిందే అని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు జాబ్స్‌తో బిజీగా ఉంటున్నారని.. ఈ క్రమంలో పిల్లలు చెడుకు బానిసలు అవుతున్నారన్నారు. అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్ జలవిహార్ వద్ద యాంటీ డ్రగ్స్ డే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, సినీ హీరో నిఖిల్ హాజరయ్యారు. డ్రగ్స్ వాడకంపై వ్యతిరేకంగా మంత్రులు, టీజీ న్యాబ్ ఉన్నతాధికారులు షార్ట్ ఫిలింను రిలీజ్ చేశారు. అలాగే డ్రగ్స్ నివారణపై పోస్టర్లను మంత్రులు విడుదల చేశారు. ఈ సంద్భంగా పొన్నం మాట్లాడుతూ.. డ్రగ్స్ ఎవరు తీసుకున్నా ప్రభుత్వానికి , పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కొద్ది రోజుల క్రితం తెలంగాణ పోలీసులు గోవా వెళ్లి డ్రగ్స్ ముఠా చైన్ కూడా బ్రేక్ చేసినట్లు తెలిపారు. డ్రగ్స్ అమ్మేవారిని సమాజం నుంచి బహిష్కరించాలన్నారు. మాదక ద్రవ్యాలు తెలంగాణలో కనబడవద్దు అనే నినాదంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ప్రపంచంలో తెలంగాణ పోలీస్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. డ్రగ్స్ నివారణపై పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. డ్రగ్స్ నివారణే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని మంత్రి కోరారు. వారం రోజుల పాటు డ్రగ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు.

మిగతా 2 లో



## అంతరిక్షంలోకి అడుగుపెట్టిన శుభాంశు శుక్లా


### కెనడీ స్పేస్ సెంటర్ నుంచి అంతరిక్ష ప్రయోగం సక్సెస్

### స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌక ద్వారా మరో ముగ్గురితో కలసి ప్రయాణం

**న్యూఢిల్లీ,జూన్25(సమయజ్యోతి):**


భారత వైమానిక దళ గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా, ఆక్సియం–4 మిషన్‌లో భాగంగా అంతరిక్షంలోకి విజయవంతంగా దూసుకెళ్లారు. దీంతో అతను మరో చరిత్ర సృష్టించారు. శు భాన్షు కక్ష్యకు చేరుకున్న రెండవ భారతీయుడు , అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంకి ప్రయాణించిన మొదటి భారతీయుడు అయ్యారు. ఈ ప్రయోగం బుధవారం ఫ్లోరిడాలోని నాసాకు చెందిన కెన్నెడీ స్పేస్ సెంటర్ నుండి స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌక ద్వారా జరిగింది. ఆక్సియం–4 మిషన్ ఒక ప్రైవేట్ అంతరిక్ష విమాన వెంచర్. శుక్లాతో పాటు మరో ముగ్గురు అంతర్జాతీయ వ్యోమగాములు అంతరిక్షంలో చేరారు. శుభాన్షు అంతరిక్షయాత్ర భారతదేశ అంతరిక్ష కార్యక్రమంలో

# తెలంగాణ లాసెట్ 2025 లో తండ్రి, కొడుకు కలిసి అర్హత సాధించారు



| TG LAWCET- 2025 :: RANK CARD OSMANIA UNIVERSITY, HYDERABAD | |
|---|---|
| Stream | LL.B. 3 YDC |
| Hall Ticket Number | 12522309481 |
| Candidate's Name | VIJAY K |
| Father's Name | LAKSHMANNA K |
| Mother's Name | LAKSHMAMMA K |
| Date of Birth | 29/10/1978 |
| Category | SC |
| Special Category | NA |
| Gender | MALE |
| Local Area | LOCAL ( OU AREA I.E. TELANGANA STATE) |
| Marks | 42 # |
| Rank in Words | One * Six * Two * Two * Five |
| Rank in Figure | 16225 |
| Whether Qualified | QUALIFIED |

Note: a) QUALIFYING MARKS: 42
THERE IS NO MINIMUM QUALIFYING MARK FOR S.C & S.T CANDIDATES
b) # After Normalization Process
Convener



| TG LAWCET- 2025 :: RANK CARD OSMANIA UNIVERSITY, HYDERABAD | |
|---|---|
| Stream | LL.B. 3 YDC |
| Hall Ticket Number | 12513202037 |
| Candidate's Name | KAVALI SAMPATH KUMAR |
| Father's Name | KAVALI VIJAY |
| Mother's Name | KAVALI KANTHAMMA |
| Date of Birth | 15/06/2005 |
| Category | SC |
| Special Category | NA |
| Gender | MALE |
| Local Area | LOCAL ( OU AREA I.E. TELANGANA STATE) |
| Marks | 38.513406 # |
| Rank in Words | One * Seven * Nine * Eight * Zero |
| Rank in Figure | 17980 |
| Whether Qualified | QUALIFIED |

Note: a) QUALIFYING MARKS: 42
THERE IS NO MINIMUM QUALIFYING MARK FOR S.C & S.T CANDIDATES
b) # After Normalization Process
Convener

**సమయజ్యోతి న్యూస్**
**అమరచింత, వనపర్తి జిల్లా**

విద్యపై పట్టుదల, కృషి, మరియు సంకల్పాన్ని చాటిచెప్పుతూ, వనపర్తి జిల్లా అమరచింత మండలానికి చెందిన తండ్రి, కొడుకు కలిసి తెలంగాణ లాసెట్ 2025 పరీక్షలో అర్హత సాధించారు. వారు త్వరలో మూడు సంవత్సరాల ఎల్.ఎల్.బి. కోర్సులో ప్రవేశానికి అర్హులయ్యారు. కావలి విజయ్, సమయ జ్యోతి దినపత్రికలో విలేఖరిగా పని చేస్తూ, తన కుమారుడు కావలి సంపత్ కుమార్ తో కలిసి జూన్ 5, 2025న ఉస్మానియా యూనివర్సిటీ ద్వారా నిర్వహించిన లాసెట్ (LAWCET) పరీక్షకు హాజరయ్యారు. తండ్రి హైదరాబాద్‌లోని అయాన్ డిజిటల్ పరీక్ష కేంద్రంలో, కొడుకు మహబూబ్ నగర్‌లోని ఫాతిమా డిగ్రీ కాలేజీలో పరీక్షను రాశారు. జూన్ 25న విడుదలైన ఫలితాలలో, తండ్రి, కొడుకు ఇద్దరూ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఎల్.ఎల్.బి. (LLB ) మూడు సంవత్సరాల కోర్సులో చేరేందుకు అర్హత పొందినట్లు వెల్లడైంది. వారి ఈ అరుదైన విజయాన్ని స్థానికులు, బంధుమిత్రులు అభినందిస్తూ, ఈ జంట ఒకరినొకరు ప్రోత్సహించుకుంటూ విద్యారంగంలో అందరికీ ఆదర్శంగా నిలిచారనే వ్యాఖ్యలు చేశారు. వయస్సు లేదా జీవన దశ ఏదైనా కావొచ్చు, విద్యకు అడ్డంకి కాదని వారు చాటి చెప్పారు. ఈ హృద్యమైన విజయం తండ్రి–కొడుకు మధ్య ఉన్న మైత్రి, కుటుంబ ఆత్మీయత, మరియు జీవితాంత విద్యపై విశ్వాసానికి గొప్ప ఉదాహరణగా నిలిచింది. సమయ జ్యోతి బృందం తరఫున అభినందనలు శ్రీ కావలి విజయ్ గారు మరియు శ్రీ కావలి సంపత్ కుమార్ గారిని వారి గొప్ప విజయానికి సమయ జ్యోతి బృందం హృదయపూర్వకంగా అభినందించింది. "మా సహోద్యోగి విజయ్ గారు మరియు ఆయన కుమారుడు సంపత్ కుమార్ గారు చేసిన ప్రయత్నం నిజంగా ఆదర్శప్రాయమైనది. విలేఖరిత్వంలో ఎన్నో సేవలు అందించిన ఆయన ఇప్పుడు విద్యారంగంలో కూడా తన కుమారుడితో కలిసి అద్భుత విజయాన్ని సాధించడం గర్వకారణం. వీరి విజయం ప్రతిఒక్కరికీ ప్రేరణనిచ్చేలా ఉంది. వారికి భవిష్యత్తులోనూ విజయాలు సాధించాలని మనసారా కోరుకుంటున్నాం," అని సమయ జ్యోతి సంస్థ తరఫున ప్రకటించారు. విద్య పట్ల ఆసక్తి ఉన్న ప్రతిఒక్కరికీ, కావలి కుటుంబం కథ నిజమైన ప్రేరణా చిహ్నంగా నిలుస్తోంది.



కావలి సంపత్ కుమార్



కావలి విజయ్

# కొనసాగుతున్న ఆపరేషన్ 'సింధు'

**న్యూఢిల్లీ,జూన్25 (సమయజ్యోతి):**

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య వార్ కారణంగా అక్కడ చిక్కుకున్న భారతీయుల్ని రప్పించేందుకు కేంద్రం చేపట్టిన 'ఆపరేషన్ సింధు' కొనసాగుతోంది. ఈ ఆపరేషన్ ద్వారా ఇజ్రాయెల్, ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయుల్ని స్వదేశానికి తీసుకొస్తోంది. పొరుగు దేశాలకు చెందిన పౌరులకు కూడా భారత్ ఆపరేషన్ సింధు ద్వారా సాయం చేస్తోంది. ఈ ఆపరేషన్ ద్వారా ఇప్పటికే పలువురు భారతీయులు స్వదేశానికి చేరుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఇజ్రాయెల్ నుంచి 224 మంది భారతీయులతో కూడిన భారత వాయుసేనకు చెందిన విమానం ఢిల్లీకి చేరుకుంది. వారికి పాలెం విమానాశ్రయంలో అధికారులు స్వాగతం పలికారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా ఇజ్రాయెల్ నుంచి ఇప్పటి వరకూ 818 మందిని కేంద్రం స్వదేశానికి తరలించింది. మరోవైపు ఇరాన్ నుంచి 11వ విమానం ఇవాళ తెల్లవారుజామున ఢిల్లీలో ల్యాండ్ అయిన విషయం తెలిసిందే. 282 మంది భారతీయులు క్షేమంగా స్వదేశానికి తిరిగొచ్చారు. 'జూన్25న తెల్లవారుజామున మాషా (ఇరాన్) నుంచి 282 మంది భారతీయులతో ప్రత్యేక విమానం ఢిల్లీకి చేరుకుంది. దీంతో ఇప్పటి వరకూ ఇరాన్ నుంచి 2,858 మందిని స్వదేశానికి తీసుకొచ్చాం' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎక్స్‌లో పోస్టు పెట్టింది. ఇందులో పొరుగు దేశాలైన నేపాల్, శ్రీలంకకు చెందిన వారు కూడా ఉన్నారు.




## ఇరాన్ న్యూక్లియర్ వ్యవస్థను దెబ్బతీసాం

మొదటి పేజీ తరువాయి

జూన్ 22న అమెరికా ఇరాన్‌లోని మూడు న్యూక్లియర్ కేంద్రాలైన ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌లపై దాడులు జరిపింది. అయితే ఈ దాడుల్లో ఇరాన్ న్యూక్లియర్ ప్రధాన భాగాలను ధ్వంసం కాలేదని , కేవలం కొన్ని నెలల తర్వాత వాయిదా వేశారని ఈ నివేదిక చెబుతోంది. ఈ సౌకర్యాలకు నష్టం జరిగినప్పటికీ, ఇరాన్ న్యూక్లియర్ మౌలిక సౌకర్యాలు చాలా వరకు సురక్షితంగా ఉన్నాయని తెలుస్తోంది. ఈ షయంపై సమాచారం ఇచ్చిన ఇద్దరు వ్యక్తులు, గుర్తింపు వెల్లడించకుండా, ఈ దాడులు ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్ సౌకర్యాలకు నష్టం కలిగించినప్పటికీ, వాటిని పూర్తిగా ధ్వంసం చేయలేకపోయాయని చెప్పారు. ఇరాన్‌లోని అత్యంత సుసంపన్నమైన యురేనియం కొన్ని స్థలాల నుంచి దాడులకు ముందే తరలించబడి సురక్షితంగా ఉందని, సెంట్రిఫ్యూజ్‌లు కూడా చాలా వరకు సురక్షితంగా ఉన్నాయని వారు తెలిపారు. ఫోర్డోలోని లోతైన భూగర్భ యురేనియం శుద్ధి కర్మాగారం వద్ద ప్రవేశ ద్వారం కూలిపోయింది. మౌలిక సౌకర్యాలకు నష్టం జరిగింది. అయితే, భూగర్భంలోని ప్రధాన నిర్మాణాలు ధ్వంసం కాలేదని ఒక వ్యక్తి తెలిపారు. గతంలో జరిగిన అంచనాలు కూడా ఈ ఫలితాన్ని హెచ్చరించాయని ఆ వ్యక్తి చెప్పారు. ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఈ దాడులు పూర్తి విజయవంతమయ్యాయని చెప్పినప్పటికీ, డిఐఏ నివేదిక వారి వాదనలను ఖండిస్తోంది. ఈ దాడులు ఇరాన్ న్యూక్లియర్ కార్యక్రమాన్ని గణనీయంగా దెబ్బతీసినప్పటికీ, దానిని పూర్తిగా నాశనం చేయలేకపోయాయని నివేదిక స్పష్టం చేస్తోంది. ఇది అమెరికా, ఇజ్రాయెల్ నాయకుల వాదనలకు విరుద్ధంగా ఉంది. ఈ వివాదం ప్రస్తుతం అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది.

## హైకోర్టు తీర్పు మేరకు స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ హైకోర్టు తీర్పు మేరకు స్థానిక సంస్థల ఎన్నికలను రేవంత్ ప్రభుత్వం నిర్వహించాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ 30వ తేదీలోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిందని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకుండా రేవంత్ సర్కార్ చోద్యం చూస్తోందని విమర్శించారు. బుధవారం ఢిల్లీ వేదికగా మీడియాతో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. సర్పంచ్‌ల బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో సర్పంచ్‌లు అప్పులు చేసి గ్రామాల్లో పనులు చేశారని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ గుర్తుచేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై కీలకతీర్పు

మొదటి పేజీ తరువాయి

కాగా స్థానిక సంస్థల ఎన్నికల పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం విచారణ జరిపింది. ఆరు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కేసు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున న్యాయవాదులు తమ వాదనలను కోర్టుకు వినిపించారు. ఎన్ని రోజుల్లో ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహిస్తుందో చెప్పాలని హైకోర్టు పిటీషనర్లను ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదని న్యాయస్థానం నిలదీసింది. తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే ఇంకా పూర్తి అవ్వలేదని కొంత సమయం కావాలని కోర్టుని ప్రభుత్వం కోరింది. ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ అడిగింది. ఎన్నికలైనా పెట్టాలని లేదా పాత సర్పంచ్‌లనే కొనసాగించాలని పిటీషనర్లు వాదనలు వినిపించారు. ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలనే నిబంధన ఉందని.. కానీ ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహించలేదని పిటీషనర్లు వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై పిటీషనర్లు, ప్రభుత్వం, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు తీర్పు బుధవారం నాటికి రిజర్వ్ చేసింది.



## తెలంగాణలో విద్యావ్యవస్థ మరింత పటిష్టం

మొదటి పేజీ తరువాయి

ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించాలని, గ్యాస్.. కట్టెల పొయ్యిల బాధ లేకుండా మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు సోలార్ కిచెన్లు ఏర్పాటుపై వెంటనే దృష్టి పెట్టాలని సూచించారు. పదో తరగతిలో ఉత్తీర్ణలవుతున్న విద్యార్థులకు, ఇంటర్‌లో చేరుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య తేడా ఎందుకు ఎక్కువగా ఉందని అధికారుల్ని ప్రశ్నించారు. పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా ఇంటర్‌లో చేరేలా చూడాలన్నారు. ఇంటర్ తర్వాత జీవనోపాధికి అవసరమైన స్కిల్డ్ కోర్సుల్లో శిక్షణ పొందొచ్చని, తద్వారా వారి జీవితానికి ఢోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, ఇంటర్మీడియట్‌లో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఎక్కువ ఉండడంపై సీఎం అధికారులను ప్రశ్నించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా కచ్చితంగా ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సమాజం నుంచి డ్రగ్స్‌ను దూరం చేయాలి

మొదటి పేజీ తరువాయి

టీజీ న్యాబ్ ఉన్నతాధికారులు షార్ట్ ఫిలింను రిలీజ్ చేశారు. అలాగే డ్రగ్స్ నివారణపై పోస్టర్లను మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. డ్రగ్స్ ఎవరు తీసుకున్నా ప్రభుత్వానికి , పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కొద్ది రోజుల క్రితం తెలంగాణ పోలీసులు గోవా వెళ్లి డ్రగ్స్ ముఠా చైన్ కూడా బ్రేక్‌చేసినట్లు తెలిపారు. డ్రగ్స్ అమ్మేవారిని సమాజం నుంచి బహిష్కరించాలన్నారు. మాదక ద్రవ్యాలు తెలంగాణలో కనబడవద్దు అనే నినాదంతో పనిచేయాలని మంత్రి పొన్నంప్రభాకర్ తెలిపారు. ప్రపంచంలో తెలంగాణ పోలీస్‌కు ప్ర త్యేక గుర్తింపు ఉందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. డ్రగ్స్ నివారణపై పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. డ్రగ్స్ నివారణే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని మంత్రి కోరారు. వారం రోజుల పాటు డ్రగ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. కోవిడ్ తర్వాత, కోవిడ్ సమయంలో లాక్ డౌన్ ఎఫెక్ట్‌తో యువత నిర్బంధానికి గురి అయ్యారని.. ఆ సమయంలో ఫ్రెండ్స్‌గ్రూప్స్‌గా ఏర్పడి డ్రగ్స్‌కు అలవాటు పడ్డారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్ నివారణపై చాలా సీరియస్‌గావ్యవహరిస్తున్నారని తెలిపారు. డ్రగ్స్ నివారణపై ప్రతీసారి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. డ్రగ్స్ అమ్మేవారిని, రవాణా చేసేవారిని గుర్తించి అరెస్ట్ చేస్తున్నామన్నారు. డ్రగ్స్‌కు బానిస అయిన విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. 7, 8 తరగతి స్టూడెంట్స్ కూడా డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని తెలిపారు. డ్రగ్స్ కంట్రోల్ చేస్తున్న లిస్ట్‌లో తెలంగాణకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని సీపీ ఆనంద్ వెల్లడించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటే జీవితంసంతోషంగా ఉంటుందని సినీ హీరో నిఖిల్ అన్నారు. చిన్నప్పుడు నుంచి సిగరెట్, డ్రగ్స్‌కు దూరంగా ఉండటం వల్లే తన జీవితం సంతోషంగా ఉందని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. జీవితంలో హీరో, డాక్టర్, యాక్టర్, సైంటిస్ట్ అవ్వాలి అంటే ముందుగాఆరోగ్యంగా ఉండాలని హీరో నిఖిల్ పేర్కొన్నారు.

## కేసీఆర్ దమ్ముపై మాట్లాడే అర్హత రేవంత్‌కు లేదు : కవిత

మొదటి పేజీ తరువాయి

యస్.. అసెంబ్లీ పెడుదాం ఆరు గ్యారెంటీల అమలు, మహిళలను మోసం చేసినదానిపై చర్చిద్దామన్నారు కవిత. రేవంత్ రెడ్డి హుందాగా వ్యవహరించాలి. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ పార్టీని ప్రజలు క్షమించరు అని కవిత పేర్కొన్నారు. ఇక ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలో సోనియా గాంధీకి వేలాది పోస్టు కార్డులు రాశారు. అబిడ్స్ జీపీవోలో ఎమ్మెల్సీ కవిత, జాగృతి కార్యకర్తలు పోస్ట్ కార్డులను పోస్ట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తయినా ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. వృద్ధులకు రూ. 2 వేల పెన్షన్‌ను, రూ. 4 వేలు చేస్తామన్న హామీని కాంగ్రెస్ విస్మరించింది. వికలాంగుల పెన్షన్‌ను రూ. 4 వేల నుంచి రూ. 6 వేలకు పెంచకుండా కాంగ్రెస్ మోసం చేసింది. మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామన్న హామీ ఏమైంది..? గ్యారెంటీలపై సోనియా గాంధీ సంతకం పెట్టిన గ్యారెంటీ కార్డులను ఇంటింటికి పంచారు. సోనియాగాంధీ ముఖం చూసి ఓట్లేసిన మహిళలను, వృద్ధులను, వికలాంగులు మోసం చేశారు. అందుకే సోనియా గాంధీకి వేలాది పోస్టు కార్డులు పంపించాము. పెన్షన్ల మొత్తాన్ని పెంచాలని రేవంత్ రెడ్డికి ఆదేశాలివ్వాలని సోనియా గాంధీని కోరామని కవిత పేర్కొన్నారు.


**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on X @SCRailwayindia
ద.మం. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును

**నం. NW / 148 / WIII / టెండర్ నోటీసు / 2025-26, తేదీ: 24.06.2025** PUB/0767

ఇప్పటికే www.ireps.gov.in వద్ద అప్ లోడ్ చేయబడిన టెండర్ వివరాలు

1. టెండర్ నెం: టి -202526-2-022 అథారిటీ: పని యొక్క కో-ఆర్డ్ వివరణ: అడెన్/నెడ్ మరియు అడెన్/ఎకె అధికార పరిధిలో ప్రతిపాదిత రుద్దులు నిర్వహణ. టెండర్ విలువ: 10068940.77 ఎర్నెస్ట్ డబ్బు: 200400.00 పూర్తి కాలం: పన్నెండు నెలల టెండర్ ఫారమ్ ఖర్చు: 0/-

2. టెండర్ నెం: టి -202526-2-023, అథారిటీ: కో-ఆర్డ్, పని యొక్క వివరణ: నాండెడ్ డివిజన్-ఇంగ్గ్: బ్రిడ్జ్ జోనల్ డెన్/ఎన్ఇ/నెడ్ అధికార పరిధిలో పనిచేస్తుంది. సెక్షన్ PAU - PMKT PAU మరియు సెక్షన్ MLSU - AK మినహా MLSU ను మినహాయించింది. టెండర్ విలువ: 5000000.00 ఇన్ ఎర్నెస్ట్ డబ్బు: 100000.00 పూర్తి కాలం: పన్నెండు నెలలు టెండర్ ఫారమ్ ఖర్చు: 0/-

3. టెండర్ నెం: టి -202526-2-024 అథారిటీ: కో-ఆర్డ్ పని యొక్క వివరణ: నాండెడ్ డివిజన్: ధరించిన అన్ని రకాల CMS (కాస్ట్ మాంగనీస్ స్టీల్) క్రాసింగ్స్ యొక్క అన్ని రకాల రైలు విభాగాలపై క్రాసింగ్‌లు ట్రాఫిక్ పరిస్థితులలో RDSO ఆమోదించిన ట్రాన్స్‌ఫామాటిక్ రోబోటిక్ వెల్డింగ్ టెక్నాలజీని డెన్/వెస్ట్/నెడ్ మరియు డెన్/NE/NED అధికార పరిధిలో ఉపయోగించి. టెండర్ విలువ: 4050549.75 ఎర్నెస్ట్ డబ్బు: 81000.00 పూర్తి కాలం: పన్నెండు నెలల టెండర్ ఫారమ్ ఖర్చు: 0/-

4. టెండర్ నెం: టి -202526-1-025 అథారిటీ: పని యొక్క కో-ఆర్డ్ వివరణ: జోన్ వర్క్స్-2025-26 సంవత్సరానికి నాండెడ్ డివిజన్ యొక్క వార్షిక విభాగం ఒప్పందాలు-: నాన్డ్ స్టేషన్, సర్వీస్ బిల్డింగ్ మరియు కాలనీల కోసం జోనల్ వర్క్స్. టెండర్ విలువ: 15035998.06 ఎర్నెస్ట్ డబ్బు: 225200.00 పూర్తి కాలం: పన్నెండు నెలల టెండర్ ఫారమ్ ఖర్చు: 0/-

5. టెండర్ నెం: టి -202526-1-026 అథారిటీ: పని యొక్క కోఆర్ ఆర్డ్ వివరణ: జోన్ వర్క్స్-2025-26 సంవత్సరానికి నాండెడ్ డివిజన్ యొక్క వార్షిక విభాగం ఒప్పందాలు-: డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ కోసం జోనల్ వర్క్స్. టెండర్ విలువ: 15164999.67, ఎర్నెస్ట్ డబ్బు: 225800.00 పూర్తి కాలం: పన్నెండు నెలల టెండర్ ఫారమ్ ఖర్చు: 0/-

6. టెండర్ నెం: టి -202526-2-027 అథారిటీ: కో-ఆర్డ్ పని యొక్క వివరణ: జోన్ వర్క్స్ - 2025-26 సంవత్సరానికి నాండెడ్ డివిజన్ యొక్క వార్షిక విభాగం కాంట్రాక్టులు -: పూర్ణ కోసం జోనల్ వర్క్స్ టు పింపల్కుట్టి (పూర్ణ, నాండెడ్ మరియు పింపల్కుట్టి మినహా) స్టేషన్, సేవా భవనం మరియు కాలనీలు. టెండర్ విలువ: 19713998.00 ఎర్నెస్ట్ డబ్బు: 248600.00 పూర్తి కాలం: పన్నెండు నెలల టెండర్ ఫారమ్ ఖర్చు: 0/-

7. టెండర్ నెం: టి -202526-2-028 అథారిటీ: కో-ఆర్డ్, వర్క్ యొక్క వివరణ: జోన్ వర్క్స్-2025-26 సంవత్సరానికి నాండెడ్ డివిజన్ యొక్క వార్షిక విభాగం కాంట్రాక్టులు మాల్సెలు కోసం అకోలాకు (అకోలా వద్ద ఎస్సీ రైల్వే భవనం మరియు కాలనీస్. స్వి -జోనల్ వర్క్స్: - అకోలా టు అకోట్ (అకోలా మరియు అకోట్ మినహా) స్టేషన్ సేవా భవనాలు మరియు కాలనీలు. టెండర్ విలువ: 17916999.76 ఎర్నెస్ట్ డబ్బు: 239600.00 పూర్తి కాలం: పన్నెండు నెలల టెండర్ ఫారమ్ ఖర్చు: 0/-

8. టెండర్ నెం: టి -202526-1-029 అథారిటీ: పని యొక్క కోఆర్ ఆర్డ్ వివరణ: ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా రోడ్ ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా మరియు రవాణా ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా రైల్వే ఓహెచ్ ట్యాంకుల్లోకి పంప్ చేయడం సహా డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ (డాక్) నాండెడ్ లో ఒక సంవత్సరం పాటు. టెండర్ విలువ: 8914865.42 ఎర్నెస్ట్ డబ్బు: 178300.00 పూర్తి కాలం: వెల్వ్ నెలలు టెండర్ ఫారమ్ ఖర్చు: 0/-

1. టెండర్ నం: టి -202526-2-022 పని యొక్క సారూప్య స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేయడానికి): జోనల్ రచనలను మినహాయించి ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పనులు.

1. టెండర్ నం: టి -202526-2-022 పని యొక్క సారూప్య స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేయడానికి): జోనల్ రచనలను మినహాయించి ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పనులు.

2.టెండర్ నెం: టి -202526-2-023 పని యొక్క సారూప్య స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేయడానికి): పై పని రూ. 50.00 లక్షలు, అందువల్ల అర్హత ప్రమాణాలు అవసరం లేదు

3.టెండర్ నెం: టి -202526-2-024 పని యొక్క సారూప్య స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేయడానికి): పై పని రూ. 50.00 లక్షలు, అందువల్ల అర్హత ప్రమాణాలు అవసరం లేదు

4.టెండర్ నెం: టి -202526-1-025 పని యొక్క సారూప్య స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేయడానికి): ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పని / జోనల్ నిర్వహణ పనులు

5. టెండర్ నం: టి -202526-1-026 పని యొక్క సారూప్య స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేయడానికి): ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పని / జోనల్ నిర్వహణ పనులు

6. టెండర్ నెం: టి -202526-2-027 పని యొక్క సారూప్య స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేయడానికి): ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పని / జోనల్ నిర్వహణ పనులు

7. టెండర్ నెం: టి -202526-2-028 పని యొక్క సారూప్య స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేయడానికి): ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పని / జోనల్ నిర్వహణ పనులు

8. టెండర్ నెం: టి -202526-1-029 పని యొక్క సారూప్య స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేయడానికి): ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పనులు (ట్రాక్ వర్క్స్/ జోనల్ వర్క్స్ మినహా).

పైన పేర్కొన్న అన్ని టెండర్లు 15:00 గంటలకు 18.07.2025 మూసివేయబడతాయి.

Sr. డెన్ / కో - ఆర్డ్ / నాండెడ్

**నం. NW / 148 / WIII / టెండర్ నోటీసు / 2025-26, తేదీ: 24.06.2025** PUB/0766

ఇప్పటికే www.ireps.gov.in వద్ద అప్ లోడ్ చేయబడిన టెండర్ వివరాలు

1. టెండర్ నెం: టి -202526-3-017 అథారిటీ: కో-ఆర్డ్ వివరణ యొక్క వివరణ: నాండెడ్: అడెన్/ఎవిబి, అడెన్/జె మరియు అడెన్/పావు అధికార పరిధిలో ప్రతిపాదిత రబ్స్ నిర్వహణ. టెండర్ విలువ: 9153582.58 ఎర్నెస్ట్ డబ్బు: 183100.00 పూర్తయిన కాలం: తొమ్మిది నెలల టెండర్ ఫారమ్ ఖర్చు: 0/

2. టెండర్ నెం: టి -202526-3-018 అథారిటీ: పని యొక్క కో-ఆర్డ్ వివరణ: సీనియర్ డెన్ /డబ్ల్యు /నెడ్ విభాగంలో వివిధ స్టేషన్ వద్ద 2.040 కిలోమీటర్ల సరిహద్దు పొడవు కోసం ట్రెస్ ప్రయాణించకుండా ఉండటానికి పట్టణ ప్రాంతాలలో ట్రాక్ వెంట సరిహద్దు గోడ. టెండర్ విలువ: 20780943.56 ఎర్నెస్ట్ డబ్బు: 253900.00 పూర్తి కాలం: తొమ్మిది నెలల టెండర్ ఫారమ్ ఖర్చు: 0/-

3. టెండర్ నెం: టి -202526-3-019 అథారిటీ: కో-ఆర్డ్ వివరణ: స్టేట్ రోడ్‌లో (కాంక్రీటులో) ఆకస్మిక పెరుగుదల కారణంగా పార్టూర్ స్టేషన్ యొక్క ప్రసరణ ప్రాంతాన్ని పెంచడం. టెండర్ విలువ: 30366922.90 ఎర్నెస్ట్ డబ్బు: 301800.00 పూర్తి కాలం: ఆరు నెలల టెండర్ ఫారమ్ ఖర్చు: 0/-

4.టెండర్ నెం: టి -202526-3-020 అథారిటీ: కోడ్ ఆర్డ్ పని యొక్క వివరణ: (SW-I) NED: PRLI-PBN విభాగం:-PKNS-GNH స్టేషన్ల మధ్య LC No.07-km 312/4-5 కు బదులుగా రబ్ వద్ద మిగిలిపోయిన పనులను అందించడం (SW-II) నెడ్: PRLI-PBN విభాగం: GNH- WDN స్టేషన్ల మధ్య LC No.18-km 292/5-6కి బదులుగా రబ్ వద్ద మిగిలిపోయిన పనుల సదుపాయం. (Sw-III) నెడ్: PRLI- PBN: ఎల్‌సి నెం .19-కిమీకి బదులుగా నిర్మించిన రబ్ వద్ద లెఫ్ట్ ఓవర్ వర్క్స్ నిర్మాణానికి ప్రతిపాదన. 289/8-9 B/W గంగాఖర్- వాడ్గాన్ నీలా స్టాన్స్. టెండర్ విలువ: 151635496.58 ఎర్నెస్ట్ డబ్బు: 908200.00 పూర్తి కాలం: తొమ్మిది నెలల టెండర్ ఫారమ్ ఖర్చు: 0/-

5. టెండర్ నెం: టి -202526-3-021 అథారిటీ: కోడ్ ఆర్డ్ పని యొక్క వివరణ: PAU, PBN, PKNS, GNH, BMF, CWI, SIF, BLC, NDPR, DNE, HNL, NVLN, ML SU సరఫరా మరియు రోడ్ ట్యాంకర్ల ద్వారా ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా రోడ్ ట్యాంకర్ల ద్వారా తాగునీటిని రవాణా చేయడం, అడెన్/పియు విభాగంలో ఒక సంవత్సరం పాటు రైల్వే ఓహ్ ట్యాంకుల్లోకి పంప్ చేయడం సహా. టెండర్ విలువ: 14428728.60 ఎర్నెస్ట్ డబ్బు: 222200.00 పూర్తి కాలం: పన్నెండు నెలల టెండర్ ఫారమ్ ఖర్చు: 0/-

1. టెండర్ నెం.: టి -202526-3-017 పని యొక్క సారూప్య స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేయడానికి): జోనల్ రచనలను మినహాయించి ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పనులు.

2. టెండర్ నెం.: టి -202526-3-018 పని యొక్క సారూప్య స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేయడానికి): ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పనులు (ట్రాక్ వర్క్స్ / జోనల్ వర్క్స్ మినహా).

3. టెండర్ నెం.: టి -202526-3-019 పని యొక్క సారూప్య స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేయడానికి): ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పనులు (ట్రాక్ వర్క్స్/జోనల్ వర్క్స్ మినహా).

4. టెండర్ నెం.: టి -202526-3-020 పని యొక్క సారూప్య స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేయడానికి): ఓపెన్ / వెల్ / పైల్ ఫౌండేషన్‌తో పాటు వంతెన / రాబ్ / రబ్ వర్క్ నిర్మాణంతో కూడిన ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పని.

5. టెండర్ నెం.: టి -202526-3-021 పని యొక్క సారూప్య స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేయడానికి): ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పనులు (ట్రాక్ వర్క్స్/జోనల్ వర్క్స్ మినహా).

పైన పేర్కొన్న అన్ని టెండర్లు 15:00 గంటలకు 18.07.2025 మూసివేయబడతాయి.

Sr. డెన్ / కో - ఆర్డ్ / నాండెడ్
A0951

మరింత టెండర్ షరతులు/వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్ లోడ్ చేయడానికి, దయచేసి వెబ్‌సైట్‌ను https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద సందర్శించండి

# దేవాలయ నిర్మాణానికి లక్ష 50 వేల రూపాయల విరాళం- ఎమ్మెల్యే జిఎంఆర్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందించడంతోపాటు పురాతన ఆలయాలను జీర్ణోద్ధారణ చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఈఎస్ఐ ఆసుపత్రి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయం నిర్మాణానికి బుధవారం సాయంత్రం పటాన్చెరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆలయ కమిటీ ప్రతినిధులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ఒక లక్ష 50 వేల రూపాయల సొంత నిధులను విరాళంగా అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం పట్టణం డివిజన్ పరిధిలో సొంత నిధులతో ఆలయాలు నిర్మించడంతోపాటు ప్రతి ఒక్కరిలో పరమత సహనం పెంపొందించేలా మసీదులు ఆశిరా?నాలు చర్చీలు నిర్మించడం జరిగిందని తెలిపారు భవిష్యత్తులోనూ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు



ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నగేష్ యాదవ్ ఆలయ కమిటీ ప్రతినిధి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025 జాతీయస్థాయి అవార్డులపై అవగాహనా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో ఎంపీడీవో, ఎంపీవో, ఏపీవో, ఏపీఎం, పంచాయతీ కార్యదర్శులకు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025 జాతీయస్థాయి అవార్డులకు సంబంధించి గూగుల్ మీట్, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కేంద్ర స్థాయి బృందాలు గ్రామాలను సందర్శించి గ్రామాలలో ఓడిఎఫ్ ప్లస్ లో భాగంగా అభివృద్ధి చేసిన పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, మార్కులు వేస్తారు. ప్రత్యక్ష పరిశీలనకు 120 మార్కులు, సర్వీస్ లెవెల్ ప్రోగ్రెస్ 240 మార్కులు, మొబైల్ యాప్ ద్వారా సిటిజన్ ఫీడ్ బ్యాక్ 100 మార్కులు, డైరెక్ట్ అబ్జర్వేషన్ 540 మార్కులు, మొత్తం 1000 మార్కులు ఉంటాయని చెప్పారు. స్వచ్ఛ సర్వేక్షన్ టీం వచ్చినప్పుడు గ్రామాల్లో ఓడిఎఫ్ ప్లస్ లో భాగంగా అందరికీ టాయిలెట్లు ఉండాలి, వాడకంలో ఉండాలి. తడి చెత్త పొడి చెత్తను ఇంటి వద్దనే వేరుచేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ కు ఇవ్వడం, గృహాల నుండి సేకరించిన తడి పొడి చెత్తను వేరుచేసి తడి చెత్త ద్వారా సేంద్రియ ఎరువు వర్మీ కంపోస్ట్ తయారు చేయడం, పొడి చెత్తను స్క్రాప్ డీలర్లకు అమ్మడం, మురికి నీటి నిర్వహణలో ఇంటింటికి ఇంకుడు గుంతల నిర్మాణము, మురుగు నీటిని డ్రైనేజ్ కు ఎండింగ్ పాయింటుకు సోక్ పిట్ లు



నిర్మించడం, ప్లాస్టిక్ ఇతర వస్తువులను స్క్రాప్ డీలర్లకు విక్రయించాలని, గ్రామాల్లో నిండిన సెప్టిక్ ట్యాంక్ మల బురదను ఫెకల్ స్లడ్జ్ నిర్వహణ ప్లాంటుకు తరలించడం, సంపూర్ణ పారిశుద్ధ గ్రామంగా ఉంచడం, జిల్లా స్థాయిలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్, గోబర్ధన్ ప్లాంట్ల సందర్శన అంశాలపై స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ క్షేత్రస్థాయి ధ్రువీకరణ జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ వినోద్, డిఆర్ డిఓ శేషాద్రి, డిపిఓ షర్ఫుద్దీన్, డిఎల్పిఓ నరేష్, స్వచ్ఛభారత్ మిషన్ బృందం, సురేష్ కన్సల్టెంట్ బి ప్రేమ్, ఎమ్ఐఎస్ కన్సల్టెంట్ పాల్గొన్నారు.

# రైతులను బ్యాంక్ అధికారులు ఇబ్బందులు పెడితే సహించం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

రైతులను బ్యాంక్ అధికారులు పంట రుణాల పేరుతో వేధిస్తే సహించమని బిజెపి పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు క్యామ భాస్కర్, మాజీ మండలాధ్యక్షుడు కుర్వ హరీష్ అన్నారు. ఈ సందర్భంగా అమరచింత యూనియన్ బ్యాంక్ లోవారు నిరసన చేపట్టారు. అనంతరం వారు కార్యక్రమన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రైతులు బ్యాంక్ నుండి పంట పెట్టుబడి కోసం క్రాప్ లోన్లు తీసుకున్నారని అన్నారు. రైతులు పగలనక,రాత్రనక ఆరు కాలాలు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక, ఆరుతడి పంటలకు సకాలంలో వానలుకురువక ప్రకృతి సహకరించకపోవడంతో పంటలపై పెట్టిన పెట్టుబడి కూడా వెళ్లడం లేదని అన్నారు. బ్యాంక్ నుండి తీసుకున్న పంట రుణాలను అసలు,వడ్డీ కలపి కట్టాలంటే వారు ఎక్కడి నుండి తెచ్చి కడతారని బ్యాంక్ మేనేజర్ ను వారు ప్రశ్నించారు. రైతులు తీసుకున్న పంట క్రాప్ లోన్ వడ్డీ మాత్రమే కట్టించుకొని పంట రుణాలను రెన్యువల్ చేయాలని కోరారు. ఇది వరకు ఇక్కడ విధులు నిర్వహించిన బ్యాంక్ అధికారులు క్రాప్ లోన్ వడ్డీ కట్టించుకోని రెన్యువల్ చేశారని అదే పద్ధతిని మీరు కూడా కొనసాగించాలని



డిమాండ్ డిమాండ్ చేశారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ కు వినతిపత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మెర్వ అనిల్, వగ్గు రామలింగం, బండి మన్నెపు రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ధర్మాపురం శ్రీనివాసులు, క్యామ భరత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పాలనలో కలెక్టర్ ఆదర్శం నాయకుల సన్మానం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏడాది కాలంగా ఆదర్శవంతంగా పాలన నిర్వహించారని పేర్కొంటూ కలెక్టరేట్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను బుధవారం ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, తమ అనుచర వర్గంతో కలిసి శాలువాతో సత్కరించారు. మొక్కను అందజేశారు. తక్కువ ధరకే ఇసుక అందేలా కొన్ని గ్రామాల సమీప వాగుల నుండి రీచులు అందించాలని, ముస్తాబాద్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జెడ్పి బాలుర ఉన్నత పాఠశాలను ఒకే పాఠశాలగా విలీనం చేయాలని, పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు, ఆట స్థలం గ్రౌండ్ చదును చేయించాలని కలెక్టర్ ను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, కాంగ్రెస్ శ్రేణులు గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, రంజాన్ నరేష్, ఉచ్చిడి బాల్ రెడ్డి, మిడిదొడ్డి భాను కుమార్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసిన గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్ నూతన మున్సిపల్ అభివృద్ధికి కృషి చేయండి

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

ఇటీవల జరిగిన బదిలీలలో గుమ్మడిదల నూతన మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వచ్చిన దశరథ్ బుధవారం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు నూతనంగా ఏర్పడిన గుమ్మడిదల మున్సిపల్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే కమిషనర్ కు సూచించారు



# బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని డి ఎం కు బిజెపి నాయకుల వినతి

**సమయజ్యోతి న్యూస్ జూన్ 25 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండలం లోని టెంబి నుండి బజార్ హథ్నూర్ ఆదర్శ పాఠశాల వరకు రోడ్డు రవాణా శాఖ బస్సు సౌకర్యం కల్పించాలని బజార్ హత్నూర్ మండల బిజెపి నాయకులు బుధవారం నాడు ఆదిలాబాద్ లోని బస్ డిపో లో రవాణా అధికారులకు వినతీ పత్రాన్ని సమర్పించారు.టెంబీ, మంజీరం తండా, దేగామా, జాతర్ల మరియు బజార్ హత్నూర్ నుండి బజార్ హత్నూర్ ఆదర్శ పాఠశాలకు దాదాపు 150 మంది విద్యార్థులు నిత్యం ప్రయాణం చేస్తుంటారని వారి సౌకర్యార్థం టెంబీ నుండి బజార్ హథ్నూర్ వరకు యధావిధిగా బస్సు నడపాలని రవాణా శాఖ అధికారులను కోరారు.కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్, బిజెపి నాయకులు సొంటకే గజానంద్, పాక్స్ చైర్మన్ మేకల వెంకన్న, కొత్త శంకర్, నానం రమణ, బొడ్డు భోజారెడ్డి, , గండ్ల రమేష్, , తదితరులు పాల్గొన్నారు



సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# అప్రకటిత ఎమర్జెన్సీలో మన ప్రజాస్వామ్యం!

ఎమర్జెన్సీ చీకటి రోజులు పోయాయి. 50 ఏళ్ల క్రితం నాటి ఘటనలు తలచుకుంటూ నాటి ప్రధాని ఇందిరను దునుమాడుతున్నారు. అప్పటికీ ఇప్పటికీ పెద్దగా తేడా కనిపించడం లేదు. ఎమర్జీన్సీలో లేము అన్నదే కనిపిస్తుంది తప్ప..ప్రజలు అప్రకటిత ఎమర్జెన్సీలో కాలం గడుపుతున్నారు. ప్రస్తుత పాలకుల్లో ఇది బాగా కనిపిస్తోంది. పార్లమెంటులో సమస్యలపై చర్చ ఉండదు. వారు తీసుకున్న నిర్ణయాలే అమలవుతాయి. ఇష్టానుసారం ఎన్‌కౌంటర్లతో నక్సల్స్‌ను తుదముట్టించే నిరంకుశ విధానం నడుస్తోంది. అర్బన్ నక్సల్స్ పేరుతో మేధావులు గళమెత్తకుండా చేస్తున్నారు. విమర్శలను తట్టుకునే స్థితిలో నేటి పాలకులు లేరు. విపక్షాలు కూడా అధికారమే పరమావధిగా ఎత్తులు వేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఇదో గేమ్. ధరలు తగ్గించాలని అడగవద్దు, ఉద్యోగాలు కావాలని రోడ్డెక్కవద్దు. చదువులు కావాలని కోరుకోవద్దు. మంచి ఆరోగ్యం కావాలని డిమాండ్ చేయవద్దు. జిఎస్టీ వాతలు తగ్గించాలని ఎలుగెత్తకూడదు. వారి దయా దాక్షిణ్యాల మేరకు బతకాల్సిన దుస్థితిలో భారత ప్రజాస్వామ్యం నడుస్తుందని గుర్తించాలి. పాలకులు మాత్రమే మంచి జీవితం గడుపుతున్నారు. విమానాల్లో తిరుగుతున్నారు. ప్రజలు మాత్రం నేటికీ అర్థాకలి, నిరుద్యోగం తదితర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఎమర్జెన్సీని నిందిస్తూ మనం సాధించిన ప్రగతి ఏమిటో నేతలు చర్చించాలి. నేటికీ అధికార పక్షం, విపక్షం తమకు తోచిన విధంగా నిరంకుశ విధానాలే అవలంబిస్తున్నాయి తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. అందుకే ప్రస్తుతం దేశంలో కొత్తగా చీకటి రోజులు తాండవిస్తున్నాయి. నేతలు తమ నిరంకుశ విధానాలతోనే నేటికీ రాజ్యమేలుతున్నారు. పేరుకే ప్రజాస్వామ్యంగా మనమంతా ఘనంగా చెప్పుకుంటున్నా.. స్వేచ్ఛగా బతికే పరిస్థితి లేదు. స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితులు లేవు. ప్రభుత్వాలను విమర్శించే అవకాశం ఉండడం లేదు. ప్రభుత్వాలను విమర్శించే వేదిక లేకుండా పోయింది. పత్రికలు బాకాలుగా మారాయి. ప్రజా ఉద్యమాలను అణచివేయడంలో ఇందిరను మించి పోయారు. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ వల్ల కేవల రాజకీయ నాయకులే జైలుకు వెళ్లారు. ఇది తప్పే. ఎమర్జెన్సీ చీకటి రోజులను నిందించాల్సిందే. కేవలం తన పదవిని కాపాడు కునేందుకు ఇందిర ఎమర్జెన్సీ అస్త్రాన్ని ఉపయోగించింది. అయితే ఆనాడు మనమంతా గుర్తించని మరోకోణం కూడా ఒకటి ఉంది. ఎమర్జెన్సీలో వ్యవస్థలన్నీ పక్కాగా నడిచాయి. గ్రామస్థాయిలో కూడా ఆఫీసులు సమయానికి నడిచాయి. ఉద్యోగులు సక్రమంగా పనిచేశారు. లంచం పుచ్చుకోవాలంటేనే వణికిపోయారు. కల్తీల బెడద తొలగింది. నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉన్నాయి. బ్లాక్ మార్కెటీర్ల భరతం పట్టారు. వేళకు బస్సులు, ట్రైన్‌లు నడిచాయి. ఇన్ని మంచి పనులు జరగినా ఇవన్నీ ఎప్పుడూ ప్రచారంలోకి రాలేదు. ఎందుకంటే ప్రచారకర్తలు రాజకీయ నాయకులే కనుక వీటి గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. ఈనాడు అలాంటి పరిస్థితి ఎందకు లేదో ప్రజలు చర్చించాలి. అందుకే ఆనాటి ఎమర్జెన్సీని తలదన్నేలా నేటి పాలకులు తమ విధానాలను కొనసాగిస్తున్నారు. యాభై సంవత్సరాల క్రితం 1975లో అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 21 నెలల పాటు దేశంలో అత్యయికస్థితిని విధించారు. తనను వ్యతిరేకించిన నేతలను జైళ్లల్లో తోసారు. అడగడానికి వీలు లేకుండా చేశారు. ఇదంతా కేవలం పదవిని కాపాడుకునే ప్రయత్నం తప్ప మరోటి కాదు. నిజంగానే ఇందిర తీసుకున్న ఈ నిరంకుశ నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమించి జనతా పార్టీకి అంకురార్పణ చేశారు.ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి మహామహులంతా ఒక్కటిగా చేరి జనతా పార్టీగా అధికారం చేపట్టారు. మంచి నిర్ణయాలు తీసుకున్నారు. కానీ అది ఎంతో కాలం నిలవలేదు. ప్రధాని పదవికి పోటీపడిన వారంతా జనతాపార్టీని విచ్చిన్నం చేశారు. ఇలా జనతా సమయంలోనూ, తరవాత ఎన్టీఆర్ హయాంలోనూ ఇలాగే జరిరగింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్‌ను స్థాపించి,దానిని అధికారంలోకి తీసుకుని వచ్చేందుకు ప్రయత్నించినా, అదికూడా ఎక్కువ కాలం నిలవలేదు. మనదేశంలో ప్రజాస్వామ్యం వల్ల రాజకీయ నేతలు బాగుపడ్డారే తప్ప ప్రజలు బాగుపడలేదని 78 స్వాతంత్ర్యం వల్ల తెలిసింది. కొన్ని కుటుంబాలే బాగుపడుతున్నాయి. ప్రతి ఎన్నికల్లో నూ ప్రజలు ఓడిపోతున్నారు. రాజకీయ నాయకులు గెలుస్తున్నారు. నిరంకుశం పైకి కనపించకుండా అప్రకటిత ఎమర్జెన్సీ విధానాలు కొనసాగిస్తున్నారు. ప్రధానంగా వారసత్వ రాజకీయాలదే పెత్తనంగా మారింది. మళ్లీమళ్లీ తామే గెలవాలన్న కుటిల వ్యూహంతో చేస్తున్న విన్యాసాలు, పథకాలు, ప్రయత్నాలు దేశాన్ని పురోగమించడానికి అడ్డుపడుతున్నాయి. భారతదేశం బ్రిటిష్ వలస పాలన సంకెళ్లను తెంచుకున్న తర్వాత, మన ప్రజాస్వామ్యానికి ఎమర్జెన్సీ రూపంలో తీవ్రమైన ముప్పు ఎదురైందన్నది ముమ్మాటికీ నిజం. అంతకు ముందు అంటే బ్రిటిషర్ల కన్నా ముందు కూడా మొఘలులు, ఖిల్జీలు, నిజాంలు ఇలా ఎందరో దేశాన్ని పాలించి భారత దేశాన్ని దోచుకున్నారు. బ్రిటిషర్లు కూడా దోచుకున్నారు. వీరంతా నిరంకుశంగానే దోచుకున్నారు. ఆ తరవాత స్వాతంత్రం ఉద్యమం జరిగి, దేశం ముక్కలుగా విభజించబడిన తరవాత దోపిడీ కొత్త రూపంలో ప్రవేశించింది. ఆనాడు రాజులు రాజ్యమేలితే ఇప్పుడు కుటుంబాలు రాజ్యమేలుతున్నాయి. నెహ్రూ వారసత్వం ఇంకా కొనసాగుతూనే ఉంది. రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని కాంగ్రెస్ నేతలు నిత్యం స్మరిస్తూనే ఉంటారు. వందలాది ప్రతిపక్ష నేతలను, వేలమంది కార్యకర్తలను కారాగారాల్లో నిర్బంధించింది. పౌరహక్కులకు, ప్రాథమిక హక్కులకు ఎమర్జెన్సీ పాతరేసింది. భావప్రకటన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని హరించివేసింది. శాంతియుతంగా నిరసనలు తెలియజేయడానికి కూడా ఎక్కడా ఎవరూ గుమిగూడడానికి వీల్లేకుండా చేసింది. పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేసింది. సెన్సార్‌షిప్ విధించింది. ఆఖరుకు న్యాయవ్యవస్థ స్వతంత్ర తకు కూడా క్లెళెం వేయడానికి ప్రయత్నించింది. ఎమర్జెన్సీ ప్రకటించి ఇవన్నీ చేసిన ఇందిరనే మళ్లీ ప్రజలు ఎన్నుకున్నారు. ఆమె తనయుడినే మళ్లీ ప్రధానిగా ఎన్నుకున్నారు. ఇప్పుడు ఆయన తనయుడు రాహుల్ ప్రధాని కావాలంటూ కోసం శపథం తీసుకున్నారు. ప్రజలకు విద్య, వైద్యం అందించకుండా, కనీస వసతులు కల్పించకుండా చేస్తున్న పాలన కారణంగా ప్రజలు చైతన్యం కావడం లేదు. ఓటు బ్యాంక్ రాజకీయాల్లో ప్రజలు ఓడిపోతున్నారు. ప్రజాస్వామ్యం ముసుగులో నిరంకుశ నేతలు రాజ్యమేలు తున్నారు. యాభై సంవత్సరాల క్రితం మన ప్రజాస్వామ్య వ్యవస్థ పునాదులను కదిలించిన అత్యయిక స్థితి నేటి తరానికి చరిత్ర. దీనిగురించి తెలుసుకోవాల్సిందే. నేడు జరుగుతున్న పాలనా తీరును కూడా చర్చించాలి. నిజానికి ఆనాడు జనతా పార్టీ విజయం అత్యయిక స్థితికి ముగింపు పలికింది. ప్రజాస్వామ్య విలువలు గెలిచాయి. ఆ చీకటి కాలం నుంచి మనం నేర్చుకున్న పాఠాలను భారతదేశ ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలి. ఇది రాజకీయ నాయకుల వల్ల కాదని తేలిపోయింది. ప్రజాస్వామ్య సూత్రాలను కాపాడ టానికి, పౌర స్వేచ్ఛను రక్షించడానికి, అధికార సమతౌల్యం ఉండేలా పటిష్ఠమైన వ్యవస్థ మనగలగడానికి ప్రజలు గట్టిగా నిలబడాలి. అప్పుడే మనమంతా స్వేచ్ఛగా బతకగలం. పాలకులు కూడా ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేయగలరు. ఎమర్జీన్సీని వ్యతిరేకిస్తూనే, రాజకీయ నేతల అప్రకటిత ఎమెర్జెన్సీ కార్యక్రమాలను నిదీయాలి. అప్పుడే దేశానికి మంచిరోజులు వస్తాయని గుర్తించాలి.

# అరాచకం సృష్టిస్తానంటే చూస్తూ ఊరుకోం

## రాష్ట్రంలో అశాంతి నెలకొల్పే కుట్రలను సహించం

## వైకాపాకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరిక

**రాయచోటి,జూన్25(సమయజ్యోతి):** వైసీపీ నాయకులు, కార్యకర్తలు జగన్మోహన్ రెడ్డి మాటలు విని ప్రజల జోలికి వస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు అంటూ వార్నింగ్ ఇచ్చారు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.. అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అశాంతి నెలకొల్పేందుకు రెచ్చగొట్టే కార్యక్రమాన్ని నిర్వహించే వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.. వైసీపీ నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరామర్శల పేరుతో మందీమార్బలంతో వెళ్లి అల్లర్లు సృష్టించాలని చూస్తున్నారని ఆరోపించారు.. విజయవాడలో వరదలు వచ్చిన సమయంలో 75 ఏళ్ల వయసులో 12 రోజులు ప్రజల మధ్యనే ఉండి ఆదుకున్న నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు? వరద కష్టాలు తెలిసిన ప్రజలను పరామర్శించకుండా బెంగళూరుకు పారిపోయిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు.. ఇప్పుడు కార్యకర్త చనిపోయారని సాకు పెట్టుకుని ప్రజలలో దండయాత్రగా వెళ్లి అంతు చూస్తామని సినిమా పోస్టర్లు వేయించుకుంటున్నాడు? ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అని మండిపడ్డారు. గత ఐదేళ్లలో పాలకులు చేసిన పాపాలు ఎలా ఉన్నాయి.. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలని సూచించారు రాంప్రసాద్‌రెడ్డి.. గత 10 రోజులలో రాష్ట్రంలోని 64 లక్షల మందికి రూ.8500 కోట్లు ఖాతాలలో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది అని వెల్లడించిన ఆయన.. ప్రభుత్వ కార్యక్రమాలు చూసి వైసీపీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి కి కడుపు మండే రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్నాడు అని దుయ్యబట్టారు.. వైసీపీ నాయకులు,



కార్యకర్తలు జగన్మోహన్ రెడ్డి మాటలు విని ప్రజల జోలికి వస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు? వైసీపీ గుండాలు జైలలో పడితే వాళ్లను పరామర్శించడానికి జగన్ వెళ్తారు.. తప్పా ప్రజల కోసం ఏనాడు జనంలోకి రాలేదు అని ఎద్దేవా చేశారు.. వైసీపీ అరాచకాలను ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు.. చట్ట పరిధిలో కఠిన చర్యలు తీసుకుంటుంది.. రాబోయే రోజుల్లో ఇచ్చిన మాట ప్రకారం మరిన్ని సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందన్నారు .

# మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని - రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ చురుకైన చర్యలు

జూన్ 26ను ప్రపంచవ్యాప్తంగా "మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవంగా" జరుపుకుంటారు. ఈ సందర్భంగా భారతదేశం కూడా ప్రపంచ దేశాల సరసన ఈ పెరుగుతున్న ముప్పుపట్ల అవగాహన కల్పిస్తూ, సహకారం, సంఘీభావంతో మత్తుమందులేనిసమాజాన్ని నిర్మించాలన్న సంకల్పాన్నిపునరుద్ఘాటిస్తోంది. ఈ రోజుమాదకద్రవ్యాల సమస్య చిన్నదేం కాదు –ఇది ఇప్పుడు ఒక ప్రపంచమార్గ విపత్తుగా మారింది. ఐక్యరాజ్యసమితి మాదకద్రవ్యాలు మరియు నేరాల విభాగం (UNODC) ప్రకారం, 2021లో ప్రపంచవ్యాప్తంగా సుమారు 296 మిలియన్ల మంది మాదకద్రవ్యాలను వినియోగించారు. ఇది గత దశాబ్దంతో పోల్చితే 23% పెరుగుదల. అంతేకాక, 39 మిలియన్లకు పైగా ప్రజలు మత్తు పదార్థాల మీద ఆధారపడే వ్యాధులతో బాధపడుతున్నారు. ఈ దుర్వినియోగం సమాజాలను దెబ్బతీయడమే కాకుండా,వ్యవస్థీకృత నేరాలకు ఊతమిస్తూ,మానవ జీవితం, గౌరవాన్ని తీవ్రంగా హానికరం చేస్తోంది. బిలియన్ల డాలర్ల విలువైన అంతర్జాతీయ డ్రగ్ వ్యాపారం కేవలం నేరపూరిత వ్యవస్థే కాక, ఇది మానవత్వాన్ని మింగేస్తున్న విపత్తు.భౌగోళికంగా, భారతదేశం ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, ఇరాన్ వంటి పశ్చిమ దిశ మత్తుమందు ఉత్పత్తిదారులా, మయన్మార్, థాయ్‌లాండ్, లావోస్ వంటి తూర్పు దేశాల మధ్యలో ఉండడం వల్ల ఇది ఒక ట్రాన్సిట్ కారిడార్‌గా మారింది. 2019లో భారత ప్రభుత్వం చేసిన అధ్యయనం ప్రకారం, జనాభాలో సుమారు 2.06% మందికి మాదకద్రవ్య వినియోగంఉంది. దాదాపు 8.5 లక్షల మంది డ్రగ్స్‌ను ఇంజెక్ట్ చేస్తున్నారు. ప్రధానంగా గంజాయి,ఆల్కహాల్, హెరాయిన్, సింథటిక్ డ్రగ్స్‌వినియోగం పెరుగుతోంది, ముఖ్యంగాయువతలో. ఈ సమస్య నగరాలు, గ్రామీణ ప్రాంతాలు, సరిహద్దు రాష్ట్రాలన్ని గడగడలాడిస్తోంది. NDPS చట్టం వంటి బలమైన చట్టాలు, Narcotics ControlBureau (NCB), Railway Protection Force (RPF), రాష్ట్ర పోలీసులు వంటిఏజెన్సీల చురుకైన చర్యలున్నా, డ్రగ్‌ట్రాఫికర్లు మారుమారుతున్న మార్గాలు,సాంకేతికత వినియోగంతో మళ్లీవ్యాపిస్తున్నారు. అందువల్ల అణిచివేత,పునరావాసం, అవగాహన రంగాలలోనిరంతర జాతీయ శ్రమ అవసరం.ముఖ్యంగా బాధితులుగాయువత,విద్యార్థులు, పట్టణ కార్మిక వర్గం,వీధి పిల్లలు, రైతులు, మహిళలు, ఖైదీలు ఉన్నారు.ఈ సమూహాలు ఒత్తిడి, పేదరికం, పర్యవేక్షణ లోపం , జీవనశైలిలోమార్పుల కారణంగా మత్తుమందుల బారిన పడుతున్నారు.డ్రగ్ ముఠాలు ఆధునిక సాంకేతికత, గోప్యమైన కమ్యూనికేషన్ మార్గాలు, డిజైనర్ డ్రగ్స్ ద్వారా పని చేస్తుండడంతో, చట్టాన్ని అమలు చేయడంకష్టతరం అయింది. భౌగోళికబలహీనతలు,మారుమూల ప్రాంతాల్లోనిఘా లోపాలు,మరియు మత్తుమందులపైఅవగాహన లోపం వల్ల సమస్య మరింతతీవ్రతరంఅవుతోంది. అందుకే చట్టఅమలు, ఆరోగ్యం, విద్య, సంఘ భాగస్వామ్యంతో కూడిన సమన్విత విధానం అవసరం.భారతదేశం%చీణూూ% చట్టం, 1985 ద్వారా బలమైన చట్టపరమైన వ్యవస్థను కలిగిఉంది. ఇది వైద్య/శాస్త్రీయ అవసరాలుమినహా మాదకద్రవ్యాల ఉత్పత్తి,లవినియోగం, నిల్వ, అమ్మకం, రవాణాను నిషేధిస్తుంది. దీని కింద ఉల్లంఘనలకుజీవిత ఖైదు లేదా మరణశిక్ష వంటి శిక్షలు ఉన్నాయి. 1988 చట్టం ఆధారంగాముందస్తు చర్యలు కూడా తీసుకోవచ్చు.నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (NCB), డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (DRI), సెంట్రల్‌బ్యూరో ఆఫ్ నార్కోటిక్స్ (CBN), రాష్ట్ర పోలీసులు, RPF, GRP,BSF , కోస్ట్ గార్డ్ వంటి సంస్థలు కలిసి పని చేస్తున్నాయి.రైల్వే వ్యవస్థను ట్రాఫికర్లు ఎక్కువగా వినియోగిస్తున్నారు.అందుబాటులో ఉండటం, ఖర్చు తక్కువ ఉండటం, రూట్ల సౌలభ్యం వల్లమత్తుమందులను రైళ్ల ద్వారా తరలిస్తున్నారు. ట్రైన్లు, ప్లాట్‌ఫామ్‌లు,పార్శిల్ వాన్లలో డ్రగ్స్ దాచిన విధంగాతరలిస్తున్న smugglers ను పట్టుకోవడంలో RPF కీలక పాత్ర పోషిస్తోంది.RPF రెగ్యులర్ తనిఖీలు, పార్శిల్ చెక్‌లు, నిఘా బృందాలు, స్నిఫర్ డాగ్స్, CCTV నిఘాతో SMUGGLERS ను అడ్డుకుంటోంది. ఇతరఏజెన్సీలతో కలసి సంయుక్త దాడులు,ఇంటెలిజెన్స్ ఆధారిత తనిఖీలు చేస్తోంది.సిబ్బందికి శిక్షణ, కేసుల రికార్డులు,పునరావృత నేరగాళ్లపై నిఘా వంటిచర్యలతో RPF డ్రగ్ రవాణానుఅరికట్టడంలో ముఖ్యంగాకనిపిస్తోంది.మాదకద్రవ్యాల రవాణా,దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోరాటంలో RPF ప్రతి పౌరుని సహకారంకోరుతోంది. మీరు అప్రమత్తంగా ఉండండి, అనుమానాస్పదకార్యకలాపాలను నివేదించండి. మనభవిష్యత్తు తరాల కోసం సురక్షితమైన,మత్తుమందుల లేని భారతదేశాన్ని కలసి నిర్మిద్దాం."ఒక తప్పు నిర్ణయం, మీ కలలన్నింటినీ చిదిమేస్తుంది మాదకద్రవ్యాలకు నో చెప్పండి!"






M.Suresh, IRPFS
DIG –cum-CSC/RPF/NCR, Prayagraj





## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**సమయజ్యోతి న్యూస్ గుడిహత్నూర్**

మండలం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్త ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కార్యక్రమాల పనితీరు, రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాని చుట్టు పరిసరాలను పరిశీలించి అపరిశుభ్రత లేకుండా చూడాలని పంచాయతీ సెక్రెటరీ కి తెలిపారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఏమైన రిపేర్స్ ఉంటే డి ఈ అధికారికి తెలపాలని సూచించారు, సందర్భంగా మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్యాంసుందర్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ నిరసనకు ప్రభుత్వం దిగొచ్చింది

## బీఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

పటాన్చెరు నియోజకవర్గంలోని జిన్నారం పటాన్చెరు రామచంద్రాపురం అమీన్పూర్ మండలాల్లో రైతులకు రైతు భరోసా నిధులు జమ కాకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ గత వారం పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే శ్రీ హరీష్ రావు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు రైతులతో కలిసి జిన్నారం మండల కేంద్రంలో మహా ధర్నా నిర్వహించిన సంగతి అందరికీ తెలిసిందే ఈ ధర్నాలో ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా నిధులను విడుదల చేయాలని లేదంటే రింగు రోడ్ దిగ్బంధించాలని హెచ్చరించి ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి వేశాక వెంటనే ప్రభుత్వం స్పందించి రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసిందని ఆదర్శ్ రెడ్డి తెలిపారు దీంతో అనేకమంది రైతులకు మెసేజ్ల ద్వారా నిధుల జమ వివరాలు అందాయి ఈ విజయానికి ముఖ్య కారకులైన మాజీ మంత్రి శ్రీ హరీష్ రావుకు ఉద్యమంలో పాల్గొన్న రైతులకు బీఆర్ఎస్ నాయకులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు రైతుల కోసం బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన ఈ పోరాటం విజయవంతమైందని భవిష్యత్తులోనూ రైతుల హక్కుల కోసం అహర్నిశలు పోరాడుతామని ఆదర్శ్ రెడ్డి స్పష్టం చేశారు



## జిల్లాకు మంత్రుల రాక

### కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి

### కంది శ్రీనివాస రెడ్డి పిలుపు

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక శాఖ,ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,జిల్లాకు చెందిన కార్మిక,గనుల శాఖా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మంత్రుల హోదాలో తొలిసారి గురువారం ఆదిలాబాద్ కు విచ్చేయుచున్నట్టు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మావల వద్ద భారీ బైక్ ర్యాలీ తో వారికి ఘన స్వాగతం పలకనున్నట్టు ఆయన తెలిపారు.కాంగ్రెస్ శ్రేణులు గురువారం ఉదయం 9-30 వరకు పెద్ద ఎత్తున మావల బైపాస్ వద్దకు తరలిరావాలని ఆయన కోరారు.మావల బైపాస్ నుంచి అంబేద్కర్ చౌక్ వరకు కొనసాగే ర్యాలీలో జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ,కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేసారు.







# నూతన ప్రతిపాదనలు సిద్ధం చేయండి

## కార్పొరేటర్ పుష్పనగేష్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

రామచంద్రపురం డివిజన్ మయూరి నగర్ కాకతీయ నగర్ కాలనీల మధ్య రోడ్ లో చాలా కాలం క్రితం వేసిన ఓపెన్ డ్రైన్ పైప్ లైన్ వల్ల నీరు ఎక్కడికి పోక రోడ్ ల మీదకు మురికి నీరు చేరి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిసిన కార్పొరేటర్ బుధవారం జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగ అధికారులు ఈఈ సురేష్ ఏఈ దివ్య తో కలిసి సమస్య ఉన్న ప్రదేశంలో పర్యటించి డ్రైనేజీ డ్రైన్ కలవడంతో నీరు ఎక్కడికి పోక రోడ్ పైకి వచ్చి ఇబ్బంది అవుతుందని వివిస్పి ప్లాజా నుంచి శ్రీ సాయి నగర్ థీమ్ పార్క్ వరకు సుమారు రు 1.00 కోటి తో స్ట్రోమ్ వాటర్ డ్రైన్ కొరకు నూతన ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని అధికారులను జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆదేశించారు మయూరి నగర్ మండల్ ఆఫీస్ కార్యాలయం రోడ్లో కూడా వర్షపు నీరు ఆగుతున్నాయని అక్కడ కూడా స్ట్రోమ్ వాటర్ డ్రైన్ ప్రతిపాదన చెయ్యమని



కార్పొరేటర్ దంపతులు అన్నారు వారితో కాలనీ అధ్యక్షులు మాధవ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రామ్ రెడ్డి చక్రవర్తి మాణిక్య రెడ్డి వీర్శెట్టి గోవర్ధన్ రెడ్డి రాజు బ్రహ్మరాజు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి యువరైతు బలి

**సమయజ్యోతి న్యూస్ జూన్ 25 బజార్ హత్నూర్**

నేరడిగొండ మండలంలోని లింగట్ల గ్రామానికి చెందిన యువరైతు సాబ్లే సుభాష్ తన చేనులో పత్తి పంటకు కలుపు తీస్తున్న సమయంలో వేలాడుతూ ఉన్న విద్యుత్ తీగ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. గత కొన్ని నెలల నుండి విద్యుత్ తీగ వేలాడుతున్న విషయాన్ని విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా దానిని బాగు చేయాలని ఎన్నో సార్లు మొర పెట్టుకున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడం, వారి నిర్లక్ష్యానికి నేడు ఒక నిరుపేద యువ రైతు మృతి చెందాడు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు డిమాండు చేశారు



# కాంగ్రెస్ అధికార దాహానికి ఎమర్జెన్సీ ఓ నిదర్శనం

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

చీకటి అధ్యాయానికి 50 ఏళ్లు, ఎమర్జెన్సీ పాలన దేశానికి ఓ మాయని మచ్చ, దేశ ప్రజల గొంతు నొక్కి కాంగ్రెస్ చేసిన అరాచకాలకు నిదర్శనమని,కాంగ్రెస్ అధికార దాహానికి ఎమర్జెన్సీ ఓ నిదర్శనమని కరీంనగర్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బుధవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాటల్లో యథాతథంగా ఇలా అన్నారు. ఇందిరను మించిన దురాలోచన రాహుల్ గాంధీది. ప్రతిపక్ష ప్రభుత్వాలను కూల్చేందుకు 99 సార్లు 356 ఆర్టికల్ ను కాంగ్రెస్ దుర్వినియోగం చేసిందన్నారు. దేశంలో ఎమర్జెన్సీ పాలనకు నేటికి 50 ఏళ్లు. 1975 జూన్ 25 నుండి 21 నెలలపాటు ఎమర్జెన్సీ పాలన పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి దేశ ప్రజల గొంతును నొక్కేశారు. కాంగ్రెస్ పార్టీ అధికార దాహానికి ఎమెర్జెన్సీ పాలన ఓ నిదర్శనం. అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ విరుద్ధంగా ఎన్ని అడ్డదారులైన తొక్కేందుకు, చివరకు ప్రజల ప్రాణాలను తీసేందుకు, ప్రజ్వాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ వెనుకాడదనే దానికి ఎమర్జెన్సీ పాలనే ఓ ఉదాహరణ. ఎమెర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన ప్రతిపక్ష నాయకులను, ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ, జనసంఘ్ నాయకులను మీసా కింద జైళ్లలో పెట్టారు. పత్రికలపై సెన్సార్ విధించారు. పౌరుల ప్రాథమిక హక్కులను హరించారు. మానవ హక్కులను, స్వేచ్ఛను హరించి వేశారు. ప్రశ్నించిన ఎంపీల సభ్యత్వాన్ని కూడా రద్దు చేసిన నీచమైన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే. తెలుగు రాష్ట్రాల్లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన డీఎస్పీ రెడ్డి, జంగారెడ్డి, వి.రామారావు, జూపూడి యజ్ఞ నారాయణ, పీవీ చలపతి రావు, వెంకయ్య నాయుడు, సీహెచ్ విద్యాసాగర్ రావు, ఇంద్రసేనా రెడ్డి, అశోక్ యాదవ్ తదితర ఏబీవీపీ, జనసంఘ్ కార్యకర్తలతోపాటు చాలా మంది సంఘ్ పరివార్ కార్యకర్తలను అరెస్ట్ చేసిన చరిత్ర కాంగ్రెస్ దే. ఎమెర్జెన్సీ కాలంలో సంజయ్ గాంధీ బృందం చేసిన అరాచకాలకు అంతులేదు. ఎమర్జెన్సీ పాలనతో విసిగిన ప్రజలు కాంగ్రెస్ ను ఓడించినా ఆ పార్టీ నేతల్లో మార్పు రాకపోవడం సిగ్గు చేటు. కేంద్రంలో అధికారంలో ఉన్నంత కాలం రాష్ట్రాల్లోని ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను కాంగ్రెస్ కూలదోసింది. 1947 నుంచి 2014 వరకు రాష్ట్రాల్లోని ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాన్ని కూలదోసేందుకు కాంగ్రెస్ ఏకంగా 90 సార్లు ఆర్టికల్ 356ను దుర్వినియోగం చేసింది. అబద్ధాలను ప్రజల్లోకి ప్రచారం చేయడం, ఎన్నికల యంత్రాంగంపై నిరాధార ఆరోపణలు, మైనారిటీల బుజ్జగింపు, ఓటుబ్యాంకు రాజకీయాలు, విభజన రాజకీయాలు, ఎన్నికల హింస, ఓటర్లను ప్రలోభ పెట్టడం, రాజ్యాంగం దాని సూత్రాల పట్ల గౌరవం లేకపోవడం వంటివి కాంగ్రెస్ లక్షణాలు. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని తారుమారు చేస్తుందని, రిజర్వేషన్లను నాశనం చేస్తుందని, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను బీజేపీ రద్దు చేస్తుందని పార్లమెంట్ ఎన్నికల్లో తప్పుడు ప్రచారం చేసి ఓట్లు పొందాలని చూసిన కాంగ్రెస్ కు దేశ ప్రజలు తగిన బుద్ధి చెప్పినా ఆ పార్టీ నేతలు మారలేదు. ఈ విషయంలో రాహుల్ గాంధీ నానమ్మ ఇందిరాగాంధీని మించి పోయారు. భారతదేశాన్ని అస్థిరపరచడంలో, బలహీనపరచడంలో విదేశీ శక్తుల పాత్ర ఉందనే సాకుతో అధికారాన్ని నిలుపుకునేందుకు ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధిస్తే... అధికారం కోసం ఆయన మనవడు రాహుల్ గాంధీ వివిధ దేశాల్లో పర్యటిస్తూ 'ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది' అనే ముసుగులో భారత్ లో పాశ్చాత్య దేశాల జోక్యం అవసరమంటూ నిస్సిగ్గుగా వేడుకుని దేశ ప్రతిష్టను దెబ్బతీసేందుకు యత్నించారు. ఇకనైనా కాంగ్రెస్ కుటిల రాజకీయాలను, చీకటి ఒప్పందాలను వీడి ప్రతిపక్షంగా ప్రజల పక్షాన నిలబడాలి. పార్లమెంట్ సమావేశాల్లో ప్రజాసమస్యలపై అర్థవంతంగా చర్చ జరిగేందుకు సహకరించాలి. వాటికి పరిష్కార మార్గాలను సూచించాలని కోరుతున్నామని పేర్కొన్నారు.



## నీట్ ర్యాంకర్ ఆమినా షిరీన్ ను అభినందించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

జిల్లా ఆదిలాబాద్ ఆర్టీసీ నందు రిజర్వేషన్ ఇన్చార్జ్ గా పనిచేస్తున్న సయ్యద్ అహ్మద్ హుస్సేన్ కూతురు ఆమినా షిరీన్ కి ఇంటర్లో 1000 మార్కులకు గాను 990 మార్కులు సాధించింది.అలాగే నీట్ ఎగ్జామ్ లో 503/720 మార్కులు సాధించినందుకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంఎస్ నీట్ అకాడమీ డైరెక్టర్ రఫీయుద్దీన్ సార్,క్రిసెంట్ జూనియర్ కాలేజ్ డైరెక్టర్ ముహమ్మద్ బిలాల్ గారు పాల్గొన్నారు.



## బోనాల ఉత్సవాలకు 20కోట్లు విడుదల: మంత్రి పొన్నం

**హైదరాబాద్,జూన్ 25సమయజ్యోతి:**

జంటనగరాల్లో జరిగే బోనాల ఉత్సవాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.20కోట్లు మంజూరు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. నగరంలోని 2,783 ఆలయాలకు వివిధ కార్యక్రమాలు నిర్వహణ కోసం నిధులను చెక్కుల రూపంలో జారీ చేసిందన్నారు. ఆషాఢ మాసంలో ముందుగా నగరంలోని గోల్కొండ బోనాలు జూన్ 29న జులై 1, 2 తేదీల్లో బల్కంపేట ఎల్లమ్మ బోనాలు, జులై 13, 14 తేదీల్లో శ్రీ ఉజ్జయిని మహాకాళి దేవస్థానం బోనాలు, జులై 20న లాల్ దర్వాజా బోనాలు.. జులై 23న చార్మినార్ భాగ్యలక్ష్మి బోనాలు, మిగిలిన దేవాలయాల్లో ఈ ఉత్సవాలు వైభవంగా జరుగుతాయని పేర్కొన్నారు.

## విజయవాడ నగరంలో భారీగా గంజాయి పట్టివేత

### రూ.15 లక్షలు విలువైన 200 కిలోల గంజాయి స్వాధీనం

**విజయవాడ,జూన్ 25సమయజ్యోతి:**

విజయవాడ నగరంలో భారీగా గంజాయి పట్టుబడింది. రూ.15 లక్షలు విలువైన 200 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. విశాఖపట్నం నుంచి బెజవాడకు తీసుకువస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. బుధవారం సీపీ రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో భారీగా గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన విషయాలను విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు మీడియాకు వెల్లడించారు. విశాఖపట్నం ఏజెన్సీ నుంచి తమిళనాడుకు గంజాయి తీసుకువెళ్తున్నారని అన్నారు. ఒరిస్సా వద్ద తక్కువకు గంజాయి కొని, తమిళనాడులో ఎక్కువ అమ్ముతున్నారని చెప్పారు. గంజాయిను గూడ్స్ వాహనంలో తరలిస్తుండగా నాగరాజు, అనురాగన్ సెంద్రిసోలన్ అనే నిందితులను పట్టుకున్నామని చెప్పారు. గూడ్స్ వాహనం, కారుని నిందితుల దగ్గరి నుంచి స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఈ ఏడాది 31 వేల వాహనాలు సీజ్ చేశామని, 141 నిందితులను అరెస్టు చేశామని తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాల రవాణాను ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇందులో ఎవరి పాత్ర ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. తరచూ వాహనాలు తనిఖీ చేసి పట్టుకుంటున్నామని అన్నారు.

## టీచర్స్ తో వెళ్తున్న ఆటో లారీ డీ పరామర్శించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

అదిలాబాద్ నుండి తలమడుగు మండలం,సాయి లింగీ గ్రామానికి టీచర్స్ తో వెళ్తున్న ఆటో లారీ డీ కొనగా ఆటో లో వెళ్తున్న 7 గురు మహిళ టీచర్స్ కి గాయాలవగా,ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది.వీరందరూ కేజీబీవీ కి చెందిన టీచర్స్ గా గుర్తించారు.క్షతగాత్రులను రిమ్స్ ఆసుపత్రి కి తరలించగా గాయపడ్డ వారిని బుధవారం ప్రభుత్వ రిమ్స్ ఆసుపత్రి లో పరామర్శించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్.మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ కి సూచించారు.



## రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం ఆయన రాజన్న సిరిసిల్ల జిల్ల కలెక్టరేట్ లో ఎరువుల సరఫరా పై కంపెనీ ప్రతినిధులతో సమీక్షించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో అవసరమైన మేర స్టోరేజి అందుబాటులో ఉందని, రైతులకు అవసరమైన మేర ఎరువులను స్టోర్ చేయాలని అన్నారు. ప్రైవేట్ డీలర్లకు ఖరీఫ్ సీజన్ లో ఎంత ఎరువుల అలాట్మెంట్ ఉంది, రైతులకు ఏ మేర విక్రయం చేశారు, ప్రస్తుతం ఎంత అందుబాటులో ఉంది వంటి వివరాలను కలెక్టర్ ఆరా తీశారు.

ప్రతి డీలర్ నిబంధనల ప్రకారం ఆన్ లైన్ ఈపాస్ యంత్రాల ద్వారా మాత్రమే ఎరువుల విక్రయం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బల్క్ స్టాక్ పెట్టుకొని కృత్రిమ కొరత సృష్టించడం వంటి పనులకు ఆస్కారం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు



తీసుకోవాలని అన్నారు. ఎరువుల షాపులకు ఎంత స్టాక్ ఏ సమయంలో సరఫరా చేస్తున్నారు, ప్రతి షాప్ వద్ద ప్రస్తుతం ఎంత స్టాక్ ఉంది వివరాలు అందించాలని అన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జలి బేగం, వివిధ ఎరువుల కంపెనీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాజన్న కోడెల దాణ కోసం పచ్చిగడ్డి సాగు చేయాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన గోశాలలోని కోడెల దాణ కోసం పచ్చి గడ్డి సాగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ గోశాలను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గోశాల ఆవరణ, కోడెలు, గడ్డిని పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడారు.గోశాల ఆవరణలో మట్టిని చదును చేయించాలని, నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కోడలకు నిత్యం పచ్చిగడ్డి అందించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వేములవాడ పరిధిలోని హనుమక్కపల్లిలో 22 ఎకరాలు, మర్రిపల్లిలో 40 ఎకరాలు, మూఢపల్లిలోని 20 ఎకరాలు మొత్తం 82 ఎకరాల ప్రభుత్వ భూముల్లో పచ్చి గడ్డి పెంపకానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డిని ఆదేశించారు. అలాగే గోశాలలో పనిచేసేందుకు ఇటీవల నియమించిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని, వారికి డ్రెస్ కోడ్, ఐడి కార్డ్ అందించాలని సూచించారు, సిబ్బంది నిర్వర్తించాల్సిన



విధులపై శిక్షణ అందజేయాలని, అలాగే సైలేజ్ బేరింగ్ మిషన్ కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో వేములవాడ రాజన్న ఆలయ ఇన్చార్జి ఈవో రాధాభాయ్, పశుసంవర్ధక అధికారి రవీందర్ రెడ్డి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ కు ధీటుగా నాణ్యమైన విద్య అందించాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్

**సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో**

**, జూన్ 25.**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేట్ కు ధీటుగా నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారం సోన్ కస్తూర్బా గాంధీ బాలికల వసతి పాఠశాల (కేజీబీవీ)ను ఆమె ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల రిజిస్టర్లు, హాజరు, తరగతిగదులు, వసతిగృహం, మరుగుదొడ్లు, భోజనశాల, స్టోర్‌రూమ్ లను కలెక్టర్ పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేయాలని సూచించారు. విద్యార్థుల హాజరు వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాల పరిసరాలను ప్రతి రోజు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ప్రతి పూట మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు.అంతకుముందు పదవ తరగతి విద్యార్థులకు గణితం, ఇతర సబ్జెక్టులపై కలెక్టర్ భోధన చేశారు. బోర్డుపై లెక్కలు చేయించి, ప్రశ్నలు అడిగి విద్యార్థుల సమాధానాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు కొత్త పాఠ్యపుస్తకాలు, నోటుబుకులు, యూనిఫాంలు అందాయా? అన్న విషయాలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే ప్రణాళికతో సిద్ధం కావాలన్నారు.



విద్యార్థులంతా ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ పి.రామారావు, తహసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో సురేష్, విద్యాశాఖ అధికారులు పరమేశ్వర్, సలోమి, లింబాద్రి, ప్రవీణ్, ప్రధానోపాధ్యాయులు లతాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ కార్తీక్ ను సన్మానించిన సోనాల మండల నాయకులు

**సమయజ్యోతి న్యూస్ జూన్ 25 బజార్ హత్నూర్ బోథ్**

గ్రామీణ ప్రాంత ప్రజలకు నిత్యం ఆరోగ్య సేవలు అందించిన ఆదిలాబాద్ జిల్లా ప్రముఖ యురాలజీ స్పెషలిస్ట్ డా కార్తీక్ సేవలను గుర్తించి, తను చేసిన 1500 పై చిలుకు ఆపరేషన్ లు విజయవంతం గా పూర్తి అయినా సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా వారిని సోనాల మండల నాయకులు కలిసి శాలువాతో సన్మానించారు. బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మీ సేవలు ఆదిలాబాద్ జిల్లా గ్రామీణ నిరుపేదలు అందరికి మరింత చేరువవ్వాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో పాక్స్ డైరెక్టర్ లోలపు పోశెట్టి, నియోజకవర్గ బీసీ సెల్ జూంగాలా భోజన్న, చెట్లపెల్లి సుదీర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# మాదక ద్రవ్యాల ఉచ్చులో పడొద్దు -ఎస్సై నరేష్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా పోలీస్ స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ ఆధ్వర్యంలో బుధవారం ఎస్సై నరేష్, విద్యార్థులతో మాదకద్రవ్యాల నియంత్రణపై ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. బాల్కొండ జడ్పీ హైస్కూల్, కస్తూరిబా పాఠశాల, ఆదర్శ పాఠశాల, కిసాన్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అవగాహనా నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగంవల్ల కలిగే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: ఏసీపి వెంకటేశ్వర్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

గంజాయి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, వాటి నివారణ కోసం సహకరించాలని ఏసీబీ వెంకటేశ్వర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఆయన ఆర్మూర్ పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జరిగిన మాదకద్రవ్యాల నివారణ పై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులతో సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో విద్యాభ్యాసం చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, సిడిపి పి.భార్గవి, ప్రిన్సిపాల్ విజయానంద రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఏ శ్రీదేవి, ఆర్ నలిని వెంకటరమణ, షీ టీం సుమతి, విగ్నేష్, పుష్ప పాల్గొన్నారు.




# రాంభూపాల్, రామకృష్ణలకు మానాల, వేణు సన్మానం

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకు పార్టీ గుర్తించి, సముచిత పదవులు ఇస్తుందని డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కేశ వేణు పేర్కొన్నారు.నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం వారూ ఇటీవల నూతనంగా నియామకమైన పిసిసి ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, క్రమశిక్షణ కమిటీ సభ్యుడు రామకృష్ణ లను సన్మానిస్తూ మాట్లాడారు. వీరిని నియామకం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కష్టపడ్డ వారిని గుర్తించి పదవులు ఇస్తుందనడానికి ఇదే నిదర్శనమన్నారు. పార్టీ నమ్మకాన్ని కాపాడుతూ పార్టీనీ క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసే విధంగా పనిచేయాలని వారికి సూచించారు. రామ్ భూపాల్, రామకృష్ణ మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం సాధించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్



అంతరెడ్డి రాజారెడ్డి, ఏఎంసి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, నాయకులు రత్నాకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, నవాజ్, ప్రీతం, మాజీ ఫ్లోర్ లీడర్ రాజేంద్ర ప్రసాద్, మాజీ కార్పొరేటర్ విజయ, కొండపాక రాజేష్, లవంగ ప్రమోద్ పాల్గొన్నారు.

# వృద్ధురాలిని పరామర్శించిన కలెక్టర్

## మెరుగైన చికిత్స అందించాలని ఆదేశం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిది , నిజామాబాద్ బ్యూరో**

ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పెర్కిట్ ప్రాంతానికి చెందిన బుజ్జమ్మ అనే వృద్ధురాలిని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న బుజ్జమ్మను అంబులెన్స్ సిబ్బంది గమనించి నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చేర్పించగా, ఆమెను ఆసుపత్రి వర్గాలు సరిగా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని పలువురు ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో తక్షణమే స్పందించిన కలెక్టర్, వృద్ధురాలు బుజ్జమ్మకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జీజీహెచ్ ఆసుపత్రి అధికారులను ఆదేశించారు. అయితే తమ స్వస్థలమైన పెర్కిట్ కు చేరువలో ఉన్న ఆర్మూర్ లో చికిత్స చేయించుకుంటానని బుజ్జమ్మ దూరపు బంధువులు చెప్పడంతో ఆమెను ఆర్మూర్ ఏరియా ఆసుపత్రిలో



చేర్పించారు. ఈ మేరకు కలెక్టర్ బుధవారం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి బుజ్జమ్మను పరామర్శించారు. ఆమె కాలికి గాయం తీవ్రంగా ఉందని, మరింత మెరుగైన వైద్య సేవలు అవసరమని డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో బుజ్జమ్మను తిరిగి జీజీహెచ్ కు షిఫ్ట్ చేయాలని, పూర్తిగా కోలుకునే వరకు మెరుగైన చికిత్స అందించాలని, అవసరమైతే హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బుజ్జమ్మను వెంటనే నిజామాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందిస్తున్నారు.

# ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు:కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

## భీంగల్ మున్సిపల్ పరిధిలో కార్యక్రమాల అమలుపై సమీక్ష

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిది , నిజామాబాద్ బ్యూరో**

వివిధ వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. బుధవారం ఆయన భీంగల్ మున్సిపాలిటీని సందర్శించారు. పట్టణంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం చేపడుతున్న ముందస్తు చర్యలపై అధికారులతో సమీక్ష జరిపారు. ఒక్కో వార్డు వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షించిన కలెక్టర్, స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా చొరవ చూపాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక, మంజూరీ ప్రక్రియలలో జాప్యానికి తావు లేకుండా చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు నిర్మించుకునేందుకు అనేక మంది ఆసక్తి చూపుతున్నప్పటికీ, పట్టణ ప్రాంతాల్లో సైతం ఇందిరమ్మ ఇళ్లను అందించాలనే ప్రభుత్వ సంకల్పం మేరకు మున్సిపాలిటీల పరిధిలో కూడా ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని, మంజూరీలు తెలుపబడిన వారందరూ ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునేలా ప్రోత్సహించాలని, అవసరమైతే ఇందిరమ్మ కమిటీ సభ్యుల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేని లబ్దిదారులకు మెప్మా ఆధ్వర్యంలో బ్యాంకు లింకేజీ కింద లక్ష రూపాయల వరకు రుణం అందించేలా చొరవ చూపాలని అన్నారు. తీసుకున్న రుణాన్ని ఇంటి నిర్మాణానికి వెచ్చించేలా నిశిత పర్యవేక్షణ జరపాలని సూచించారు.



ఇళ్ల నిర్మాణాలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించుకుంటూ ముందుకెళ్లాలని, నిర్ణీత లక్ష్యానికి అనుగుణంగా పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణాలు జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 400 చదరపు అడుగులకు తక్కువ కాకుండా, 600 చదరపు అడుగులకు మించకుండా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వం తరపున అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సహాయంతో పాటు ఉచితంగా ఇసుక సరఫరా వంటి తోడ్పాటును అందించాలని సూచించారు. భారీ వర్షాలు కురిస్తే నిర్మాణ పనులకు ఆటంకాలు ఏర్పడే అవకాశం ఉన్నందున, బేస్మెంట్ లెవెల్ వరకు యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసేలా చొరవ చూపాలని అన్నారు. ఆయా దశల ఇళ్ల నిర్మాణాలను అనుగుణంగా లబ్దిదారుల ఖాతాలలో బిల్లులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తాను తదుపరి సమీక్ష జరిపే సమయానికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో పూర్తి స్థాయిలో పురోగతి కనిపించేలా అంకిత భావంతో పని చేయాలని అన్నారు. కాగా, పచ్చదనాన్ని పెంపొందిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వీలుగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ చేపడుతున్న మన మహోత్సవం కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. నర్సరీల్లో మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉంచాలని, వాటిని నాటి పరిరక్షించేలా అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. గత సీజన్ లో నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలను ఆయా కేటగిరీలుగా విభజిస్తూ, పూలు, పండ్ల మొక్కలను నివాస గృహాల కోసం పంపిణీ చేయాలని, మూడు మీటర్ల వరకు ఎత్తు కలిగిన మొక్కలను అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ ల కోసం వినియోగించాలని తెలిపారు. నాటిన ప్రతి మొక్క బతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా, వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నివాస ప్రాంతాల నడుమ ఖాళీ ప్రదేశాలలో నిలువ నీరు ఉండకుండా చూడాలని అన్నారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు మురికి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయాలని, మంచినీటితో కూడిన వనరులలో గంబుషియా చేప పిల్లలు వదలాలని సూచించారు. ప్రతి శుక్రవారం అన్ని నివాస ప్రాంతాల్లో, వ్యాపార వాణిజ్య సంస్థలలో విధిగా డ్రై డే పాటించేలా చూడాలన్నారు. ఎక్కడైనా మలేరియా, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదు అయితే, పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందులు పిచికారీ చేయించాలని, స్థానికుల బ్లడ్ శాంపిల్స్ సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపించాలని, అవసరమైన వారికి చికిత్సలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్ష అనంతరం కలెక్టర్, భీంగల్ పట్టణంలోని బోయిగల్లి, బాపూజీనగర్ లలో లబ్ధిదారులు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. వన మహోత్సవంలో భాగంగా గత సంవత్సరం మొక్కలు నాటిన బ్లాక్ ప్లాంటేషన్ ను తనిఖీ చేశారు. తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఆగస్టు 14వ తేదీ లోపు అన్ని దరఖాస్తులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా మలేరియా నియంత్రణ విభాగం అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, భీంగల్ మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్, తహసీల్దార్ షబ్బీర్ తదితరులు ఉన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో వెలుగులోకి కొత్త విషయాలు

హైదరాబాద్, జూన్25 (సమయజ్యోతి):

ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజురోజుకు కొత్త విషయాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా 2023 నవంబర్ 15 నుంచి నవంబర్ 30 వరకు భారీగా ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. ఏకంగా 4013 ఫోన్ నెంబర్లను ట్యాపింగ్ చేసినట్లుగా ప్రణీత్ రావు అండ్ టీమ్ అంగీకరించారు. అందులో 618 మంది పొలిటికల్ లీడర్ల ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు తెలుస్తోంది. 618 మందిలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఐఏఎస్, ఐపీఎస్ , పారిశ్రామిక వేత్తలు, జర్నలిస్టులు ఉన్నారు. రేవంత్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు, బండి సంజయ్ ఆయన కుటుంబ సభ్యులు, ఈటెల రాజేందర్ ఆయన కుటుంబ సభ్యులు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయన కుటుంబ సభ్యులతో పాటు అనుచరుల ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్లు గుర్తించారు. త్వరలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మైనంపల్లి హనుమంత్ రావు, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం , మర్రి శశిధర్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు మాజీ ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి , మర్రి జనార్ధన్ రెడ్డి, తాటి కొండ రాజయ్యలకు సిట్ నోటీసు ఇవ్వనుంది. ఐఏఎస్‌లు రోనాల్డ్ రాస్, గౌతంల ఫోన్లు కూడా ట్యాపింగ్ అయ్యాయి. మొత్తం 618 మంది స్టేట్‌మెంట్లను కూడా పోలీసులు రికార్డ్ చేయనున్నారు. ఇప్పటి వరకు 228 మంది స్టేట్‌మెంట్ రికార్డింగ్‌లు పూర్తి అయ్యాయి. ఇప్పటి వరకు కేవలం 2023 నవంబర్ నెలకు సంబంధించిన ఫోన్ ట్యాపింగ్ డాటా మాత్రమే విచారణ అధికారుల వద్ద ఉంది. మిగిలిన డాటా మొత్తం కూడా ధ్వంసం అయిన విషయం తెలిసిందే. 618 మంది ఫోన్ల ట్యాపింగ్‌కు సంబంధించి ఆధారాలను బట్టి ఇప్పటి వరకు 228 మంది స్టేట్‌మెంట్లను రికార్డు చేయగా.. మరికొంత మంది స్టేట్‌మెంట్లను కూడా రికార్డు చేయనుంది సిట్. ఇంతటి సంచలనమైన కేసును సీబీఐకు అప్పగించాలని, సీబీఐ విచారణలోనే అసలు వాస్తవాలు బయటకు వస్తాయని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఈ కేసులో ఎవరి పాత్ర ఉన్నా వదిలిపెట్టేది లేదని, విచారణలో ఎవరి ప్రమేయం ఉన్నా అరెస్ట్ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. అయితే ఇప్పటి వరకు అధికారుల వరకు మాత్రమే విచారణ, అరెస్ట్‌లు జరుగగా.. అధికారుల వెనక ఉన్న అప్పటి బీఆర్ఎస్ నేతలు ఎవరనేది మాత్రం దర్యాప్తులో వెల్లడి కావాల్సి ఉంది. మరోవైపు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, డీసీసీ లీగల్ సెల్ చైర్మెన్ దేవరాజు గౌడ్‌కు సిట్ బృందం నుంచి ఫోన్ వచ్చింది. దీంతో ఈరోజు బుధవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, ఆయన పీఏ కరుణాకర్ రెడ్డి, డ్రైవర్ అశోక్, కాంగ్రెస్ నాయకులు అరవింద్ సిట్ ముందు వాంగ్మూలం ఇవ్వనున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి నుంచి పోటీ చేసిన విషయం తెలిసిందే. సీఎం రేవంత్ సోదరుడు కొండల్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో పలుమార్లు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఇంటిపై పోలీసుల రైడింగ్ కూడా జరిగింది.



# తేజేశ్వర్ కేసులో ప్రధాన నిందితుడి అరెస్టు

హైదరాబాద్, జూన్25 (సమయజ్యోతి):

తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన సర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసులో ట్విస్టుల మీద ట్విస్టులు, ఊహించని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అయితే ఈ కేసులో ప్రధాని నిందితుడైన బ్యాంక్ మేనేజర్ తిరుమలరావును పోలీసులు బుధవారం శంషాబాద్ ఎయిర్‌ఫోర్ట్ సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. గద్వేల్‌కు చెందిన సర్వేయర్ తేజేశ్వర్‌ను పెళ్లైన నెల రోజులలోపే భార్య ఏకంగా ఐదు సార్లు హత్య చేసేందుకు ప్రయత్నించింది. ఫైనల్‌గా ఆరోసారి ఆమె అనుకున్నది సాధించింది. ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన తేజేశ్వర్ భార్య ఐశ్వర్య.. నెల రోజుల క్రితం తేజేశ్వర్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. కానీ, అంతకంటే ముందు ఐశ్వర్యకు కర్నూల్‌లోని ఓ బ్యాంక్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్న తిరుమలరావు అనే వ్యక్తితో సంబంధం ఉంది. తిరుమలరావు పనిచేసే బ్యాంక్‌లో ఐశ్వర్య తల్లి పనిచేసేది. ఈ క్రమంలోనే ఆమెకు, బ్యాంక్ మేనేజర్ తిరుమలరావుకు శారీరక సంబంధం ఏర్పడింది. ఆ తర్వాత తిరుమలరావుకు ఐశ్వర్యతో కూడా పరిచయం అయింది. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారింది. తిరుమలరావుకి అప్పటికే వివాహం అయినా అతనికి పిల్లలు లేరు. దీంతో.. ఐశ్వర్యను రెండో వివాహం చేసుకోవాలని తిరుమలరావు భావించాడు. అందుకే ఐశ్వర్య కూడా ఒప్పుకుంది. ఇలా ఏకకాలంలో తల్లీ కూతుళ్లతో తిరుమలరావు సంబంధం కొనసాగించాడు. కానీ, గద్వేల్‌కు చెందిన సర్వేయర్ తేజేశ్వర్‌ను ఐశ్వర్య పెళ్లి చేసుకుంది. కానీ పెళ్లైన కొన్ని రోజులకే తిరుమలరావుతో ఐశ్వర్య మళ్లీ టచ్‌లోకి వెళ్లింది. ఎలాగైనా తేజేశ్వర్‌ను వదిలించుకొని నీతో వచ్చేస్తానంటూ అతనికి చెప్పింది. దీంతో తిరుమలరావు, ఐశ్వర్య కలిసి తేజేశ్వర్ హత్యకు ప్లాన్ వేశారు. తిరుమలరావు తేజేశ్వర్‌ను హత్య చేసేందుకు కొంత మందికి 75 వేల సుపారీ ఇచ్చాడు. అతడి వద్ద డబ్బు తీసుకున్నవారిలో ప్రధాన నిందితుడైన మనోజ్ అనే వ్యక్తి. తేజేశ్వర్ సర్వేయర్ కావడంతో సర్వే పేరుతో అతణ్ని బయటకు తీసుకెళ్లాడు. ఈనెల 17న తేజేశ్వర్ ను ల్యాండ్ సర్వే పేరుతో నగేష్, పరశురాం, రాజు అనే ముగ్గురు వ్యక్తులు ఇంట్లోంచి బయటకు పిలిచారు. కారులో ఎక్కించుకొని తీసుకెళ్లారు. ముందు సీట్లో కూర్చున్న తేజేశ్వర్ మెడ పట్టుకొని రాజు, పరశురామ్ కత్తితో పొడిచారని తెలిపారు పోలీసులు. ఆ తరువాత డ్రైవర్ సీట్లో ఉన్న నగేష్ తేజేశ్వర్ కడుపులో కత్తితో పొడిచాడన్నారు. చనిపోయిన తరువాత కర్నూలు శివారులో మృతదేహాన్ని పడేశారు. డెడ్‌బాడీని చూసిన తరువాత సుపారీ బ్యాచ్ కి రూ.2లక్షలు ఇచ్చాడు తిరుమలరావు. మర్డర్‌కు ముందు బ్యాంక్ నుంచి తిరుమలరావు రూ.20 లక్షల లోన్ తీసుకున్నాడు. ఆ హత్య తరువాత ఐశ్వర్యతో కలిసి లడఖ్ వెళ్లేందుకు తిరుమలరావు ప్లాన్ వేసుకున్నాడు. అయితే తేజేశ్వర్ కనిపించడం లేదంటూ అతని తమ్ముడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని.. తేజేశ్వర్ ఫోన్ లోకేషన్ ఆధారంగా గద్వేల్ పోలీసులు కర్నూల్‌కు వెళ్లి ఓ చెరువు వద్ద తేజేశ్వర్ మృతదేహాన్ని కనిపెట్టారు. మృతదేహంపై అమ్మ అనే పచ్చబొట్టు ఆధారంగా అది తేజేశ్వర్ మృతదేహంగా నిర్ధారించారు.



# రైతు భరోసా ఎందుకు సంబరాలు : డీకే అరుణ

హైదరాబాద్, జూన్25 (సమయజ్యోతి):

స్థానిక సంస్థలకు వెళ్లే ధైర్యం కాంగ్రెస్‌కి లేదని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. రెండు ఎకరాలు ఉన్నవారికి కూడా రైతు భరోసా ఇంకా రాలేదని.. అలాంటప్పుడు రైతు భరోసా పేరుతో సంబురాలు ఎందుకు చేసుకుంటున్నారో కాంగ్రెస్ నేతలకే తెలియదని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్‌లో బీజేపీ నాయకులందరూ బాధితులేనని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్ ప్రభుత్వం ఇంత వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని నిలదీశారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ విచారణ చేయించాలని కోరారు. బుధవారం నల్లగొండలో ఎంపీ డీకే అరుణ పర్యటించారు. బీజేపీ నేతలతో పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. జూన్ 25వ తేదీ దేశ చరిత్రలో చీకటి రోజని తెలిపారు ఎంపీ డీకే అరుణ. ఎమర్జెన్సీ పేరుతో కాంగ్రెస్ చేసిన అరాచకాల గురించి ప్రజలందరికీ తెలియాలని ఎంపీ డీకే అరుణ అన్నారు. ఆనాడు పేదలపై అరాచకాలు చేశారని.. ఈనాడు సామాజిక న్యాయం అంటూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ తన అజెండాను దేశంపై రుద్దేందుకు రాజ్యాంగ సవరణలు చేపట్టిందని చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచిన కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగం గురించి మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ప్రపంచ వ్యాప్తంగా లభిస్తోన్న ఖ్యాతిని చూసి రాహుల్ గాంధీ ఓర్వలేక పోతున్నారని ధ్వజమెత్తారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత శక్తి ఏంటో పాకిస్థాన్‌కి చూపించామని తెలిపారు. ప్రధానిని విమర్శించే సీఎం రేవంత్‌రెడ్డి ఎమర్జెన్సీ గురించి ముందుగా మాట్లాడాలని ఎంపీ డీకే అరుణ హితవు పలికారు.



# తెలంగాణ రైజింగ్-2047కు ప్రశంసలు

## నిర్దేశించుకున్న లక్ష్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి

## సిఎం రేవంత్ రెడ్డికి టోనీ బ్లెయిర్ లేఖ

హైదరాబాద్,జూన్25(సమయజ్యోతి):

తెలంగాణ రైజింగ్–2047ను ప్రశంసిస్తూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ లేఖ రాశారు. .ఇటీవల దిల్లీ పర్యటన సందర్భంగా టోనీ బ్లెయిర్‌తో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రైజింగ్ విజన్ 2047గురించి ఆయనకు వివరించిన విషయం తెలిసిందే. పెట్టుబడులు, ఐటీ, ట్రిలియన్ డాలర్ల ఎకానమిలో లక్ష్యాల గురించి ఆయనతో చర్చించారు. ఈ నేపథ్యంలో టోనీ ÷–లబెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్, తెలంగాణ మధ్య అవగాహన ఒప్పందం కుదరగా.. రైజింగ్ విజన్ రూపకల్పన, అమలుకు లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను ఇరువైపుల ప్రతినిధులు మార్చుకున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రైజింగ్ 2047 తనను ఆకట్టుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డిని అభినందించిన టోనీ ఈ విజన్‌కు సహకరిస్తామని తెలిపారు. తెలంగాణ రైజింగ్–2047పై సీఎం రేవంత్ రెడ్డిని టోనీ ప్రశంసించారు. రే తెలంగాణ రైజింగ్ విజన్–2047లో నిర్దేశిరచుకున్న 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ, పెట్టుబడుల సాధన, రైతులు, మహిళా, యువ సాధికారిత, మౌలిక వసతుల కల్పన, ఐటీ, ఇతర రంగాల అభివృద్ధి లక్ష్యాలను, చేరుకునే మార్గాలను వివరించారు. తెలంగాణ రైజింగ్ విజన్ రూపకల్పన అమలుకు సంబంధించి లెటర్ ఆఫ్ ఇంటెంట్ మార్చుకున్నారు టోనీ బ్లెయిర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్ , తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు. తెలంగాణ రైజింగ్ విజన్–2047లోని స్పష్టత నిర్దేశించుకున్న లక్ష్యాలు ఎంతో ఆకట్టుకున్నాయంటూ టోనీ ప్రశంసలు కురిపించారు. తెలంగాణ రైజింగ్ విజన్–2047లో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు ఇండియాలోని ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వానికి సహకరిస్తారని టోనీ తెలియజేశారు. ఈ క్రమంలో సీఎంవోకు ఏవైనా సందేహాలు ఉంటే ఎటువంటి సంకోచాలు లేకుండా తమ ÷ఃఏఉఅ భారత ప్రతినిధిని సంప్రదించాలని సీఎం రేవంత్ రెడ్డికి టోనీ÷–లబెయిర్ సూచించారు. తెలంగాణ రైజింగ్ విజన్–2047 డాక్యుమెంట్ ఆవిష్కరణకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు టోనీ÷–లబెయిర్ తెలిపారు.



# సురక్షితంగా తిరిగొచ్చిన ఫాల్కన్-9

న్యూఢిల్లీ, జూన్25 (సమయజ్యోతి):

ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి నలుగురు వ్యోమగాములను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి తీసుకెళ్లిన స్పేస్ఎక్స్ ఫాల్కన్–9 రాకెట్ భూమికి సురక్షితంగా తిరిగి వచ్చింది. ప్రయోగం చేపట్టిన ఎనిమిది నిమిషాల్లోనే ఈ రాకెట్ భూమికి చేరింది. వ్యోమగాములతో కూడిన క్రూ డ్రాగన్ క్యాప్సూల్ ఐఎస్ఎస్‌కు వెళ్లే మార్గంలో నిర్ణీత సమయానికి ఫాల్కన్ 9 రాకెట్ నుంచి విడిపోయింది. అనంతరం ఫాల్కన్ రాకెట్ తిరిగి సురక్షితంగా భూమికి చేరింది. ఈ క్యాప్సూల్ దాదాపు 28 గంటల పాటు ప్రయాణించి రేపు సాయంత్రం 4 గంటల ప్రాంతంలో భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఐఎస్ఎస్ కు చేరుకుంటుంది. సాయంత్రం 4:30 గంటలకు ఐఎస్ఎస్‌తో అనుసంధానమవుతుందని స్పేస్ఎక్స్ శాస్త్రవేత్తలు తెలిపారు. స్పేస్ఎక్స్ కంపెనీ తయారుచేసిన ఈ ఫాల్కన్ 9 రాకెట్ ప్రపంచంలోనే తొలి ఆర్బిటల్–క్లాస్ పునర్వినియోగ రాకెట్. భారతీయులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత వ్యోమగామి శుభాన్షు శుక్లారోదసి యాత్ర ఎట్టకేలకు ప్రారంభమైంది. 'యాక్సియం–4' మిషన్‌లో భాగంగా శుభాన్షుతోపాటు మరో ముగ్గురు వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి బయల్దేరి వెళ్లారు. వీరు ప్రయాణిస్తున్న ఫాల్కన్–9 రాకెట్ ఫ్లోరిడాలోని నాసాకు చెందిన కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి నింగిలోకి దూసుకెళ్లింది. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12:01 గంటలకు ఈ ప్రయోగం జరిగింది. ఈ వ్యోమనౌక గురువారం సాయంత్రం 4:30 గంటలకు ఐఎస్ఎస్‌తో అనుసంధానం కానుంది. 14 రోజులపాటూ వ్యోమగాములు అంతరిక్షంలో ఉండనున్నారు. నాసా సహకారంతో శుక్లా ఐఎస్ఎస్‌లో వివిధ శాస్త్రీయ పరిశోధనలు చేయనున్నారు. ఈ మిషన్‌కు శుక్లా పైలట్‌గా వ్యవహరిస్తున్నారు. ం




# మెట్రో రైలులో పొగ.. ప్రయాణికులకు ఇబ్బందులు

ముంబై, జూన్25 (సమయజ్యోతి):

మెట్రో కోచ్‌లోకి దట్టమైన పొగ రావడంతో ప్రయాణికులు ఉక్కిరిబిక్కిరయ్యారు. ఊపిరాడక దగ్గుతో విలవిల్లాడారు. ముఖాలకు అందుబాటులో ఉన్న క్లాత్‌లు, మాస్కులు అడ్డుపెట్టుకున్నారు. ఏం జరుగుతోందో తెలియని అయోమయం, గందరగోళం చెలరేగింది. ముంబై బోరివలి ఏరియాలోని దేవిపద మెట్రో స్టేషన్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవేపై ఒక ప్రైవేటు బస్సు మంటల్లో చిక్కుకోవడం, అదే సమయంలో దేవిపద మెట్రో స్టేషన్‌లో రైలు ఆగడంతో పొగలు ఒక్కసారిగా కోచ్‌లోకి ప్రవేశించడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. సంఘటన వివరాల ప్రకారం, దేవిపద మెట్రో స్టేషన్‌కు పక్కనే ఆపి ఉన్న ఖాళీ బస్సు ఒక్కసారిగా మంటల్లో చిక్కుకుంది. దీంతో మెట్రో సిబ్బంది వెంటనే అప్రమత్తమై మంటలను చల్లార్చడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే, మెట్రో స్టేషన్ కిందనున్న రోడ్డుపై బస్సు పార్కింగ్ చేసి ఉండటంతో దట్టమైన పొగలు వెలువడ్డాయి. అదే సమయంలో మెట్రో రైలు ఆగడం, తలుపులు తెరుచుకోవడంతో ఒక్కసారిగా పొగలు కోచ్‌లోకి ప్రవేశించాయి. యోగేష్ నామ్‌జోషి అనే ప్రయాణికుడు ఇందుకు సంబంధించిన 50 సెకన్ల వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశాడు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌కు వీడియోను ట్యాగ్ చేశాడు. ఈ ఘటనపై మహా ముంబై మెట్రో ఆపరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ విచారం వ్యక్తం చేసింది. రైలులో అగ్నిప్రమాదం కానీ, ప్రమాదం కానీ జరగలేదని తెలిపింది. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నట్టు పేర్కొంది.



# లబ్ధిదారుల నుంచి లంచం తీసుకునే దారిద్ర్యం నాకు లేదు : జమీర్‌అహ్మద్‌ఖాన్

బెంగళూరు, జూన్25 (సమయజ్యోతి):

పేదలకు కేటాయించే ఇళ్ల లబ్ధిదారులనుంచి లంచం తీసుకునేంతటి దరిద్రం తనకు రాలేదంటూ.. గృహ నిర్మాణశాఖ మంత్రి జమీర్‌అహ్మద్‌ఖాన్ మండిపడ్డారు. బెంగళూరులో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లబ్ధిదారుల నుంచి తాను లంచం తీసుకున్నట్టు నిరూపిస్తే స్వచ్ఛందంగా రాజీనామా చేస్తానన్నారు. తన శాఖలో అవినీతికి తావు లేదన్నారు. ఎమ్మెల్యే బీఆర్ పాటిల్ ఆరోపణలపై విచారణ జరుపుతామని, ఎమ్మెల్యేతోనూ మాట్లాడతానన్నారు. బీఆర్ పాటిల్ ఎక్కడా మంత్రి లంచం తీసుకున్నారని ఆరోపించలేదన్నారు. ఏ పంచాయతీలోనైనా అటువంటి సంఘటన జరిగి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటానన్నారు. ఎమ్మెల్యే బేళూరు గోపాలకృష్ణ తన రాజీనామా కోరారని, అయితే లంచం తీసుకున్నట్లు నిరూపిస్తే తానే పదవి వదులకుంటానన్నారు. అనవసర ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.

# డ్రగ్ కేసులో మాజీ మంత్రి అరెస్టు

పంజాబ్, జూన్25 (సమయజ్యోతి):

పంజాబ్ రాష్ట్రానికి సంబంధించిన 2021 నాటి డ్రగ్స్ కేసులో శిరోమణి అకాలీదళ్ సీనియర్ నాయకుడు, ఆ రాష్ట్ర మాజీ మంత్రి విక్రమ్ సింగ్ మజీతియా అరెస్టయినట్లు తెలుస్తోంది. బుధవారం తెల్లవారుజామున విజిలెన్స్ అధికారులు అమృత్‌సర్‌లోని మజీతియా నివాసంలో ఆకస్మిక సోదాలు చేశారు. విక్రమ్ మజీతియా శిరోమణి అకాలీదళ్ పార్టీ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌కు సొంత బావ. ఆయన గతంలో పంజాబ్ రాష్ట్రమంత్రిగా కూడా పనిచేశారు. ప్రస్తుతం ఆయన భార్య గనీవే కౌర్ మజీతియా ఎమ్మెల్యేగా ఉన్నారు. 2021 నాటి డ్రగ్స్ కేసులో విక్రమ్ మజీతియా నిందితుడిగా ఉన్నారు. ఈ కేసు దర్యాప్తు చేపట్టిన సిట్.. మజీతియాకు, ఆయన కుటుంబానికి సంబంధించిన కంపెనీల్లో అక్రమ లావాదేవీలు జరిగినట్లు గుర్తించింది. ఈ క్రమంలో ఇవాళ విజిలెన్స్ బ్యూరో అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మజీతియా ఇంటిపైకి రైడింగ్‌కు రావడం స్థానికంగా సంచలనం రేపింది. ఈ సందర్భంగా మజీతియా, మరికొందరిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. కేసులో ఎవరినైనా అరెస్ట్ చేశారా..? అన్న ప్రశ్నకు అమృత్‌సర్ ఆర్పీఎస్ సంధూ అవునని చెప్పారు. అరెస్టయిన వాళ్లను ఇక్కడ నుంచి తీసుకెళ్లామని తెలిపారు. ప్రస్తుతం ఇంట్లో సోదాలు జరుగుతున్నాయని అన్నారు.

# జోహ్రాన్ మమ్దానీ: భారతీయ వారసుడి

## న్యూయార్క్ మేయర్ పదవికి స్ఫూర్తిదాయకమైన పయనం




రాహేల్ ఖాన్
మ్యానేజింగ్ ఎడిటర్ సమయజ్యోతి
జూన్ 25, 2025

ప్రపంచంలో వలస సమాజాలు రోజురోజుకూ రాజకీయ రంగంలో మరింతగా ప్రభావం చూపుతున్నాయి. ఇలాంటి పరిణామాలలో భారతీయ వంశస్థుల విజయాలు సంస్కృతిగర్వం మరియు రాజకీయ మార్పు రెండింటికీ సంకేతాలు. ఈ కొత్త నాయకులలో, న్యూయార్క్ నగరంలో యువ, దృష్టివంతుడైన నేతగా వెలుగొందుతున్న జోహ్రాన్ మమ్దానీ ప్రత్యేక స్థానంలో ఉన్నారు. కేవలం 33 ఏళ్ల వయస్సులోనే, ఆయన డెమోక్రటిక్ పార్టీ తరపున న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో ప్రధాన అభ్యర్థిగా ఉన్నారు. ఆయన నాయకత్వం %స్త్రీఘింంతీశీశం% ఉద్యమం, సామాజిక న్యాయం, సమాజాభిప్రాయానికి ముడిపడినది.వారసత్వం మరియు మూలాలుఉగాండాలోని కంపాలాలో పుట్టి, న్యూయార్క్ నగరంలోని బహుసాంస్కృతిక సమాజంలో పెరిగిన జోహ్రాన్, అనేక ప్రపంచాల సమ్మేళనాన్ని తనలో కలిగి ఉన్నాడు. అయినప్పటికీ, ఆయన భారతీయ వారసత్వం మరియు దానిచ్చిన విలువలతో బలమైన బంధం కలిగి ఉన్నాడు. ఆయన తల్లి మీరా నాయర్, వలస జీవితం, సమాజ సమస్యలను చిత్రీకరించిన ప్రముఖ భారతీయ దర్శకురాలు. తండ్రి మహ్మూద్ మమ్దానీ గారు, వలస పాలన, జాతి, వర్గ వివక్షలపై విశ్లేషణాత్మక రచనలు చేసిన గౌరవనీయులైన శాస్త్రవేత్త.మీరా నాయర్ కథా శైలితో సమాజంలోని పిరికితల కథలను అందరికీ అర్థమయ్యేలా చెప్పడం జోహ్రాన్ ఆలోచనా విధానంలో ప్రతిబింబిస్తుంది. మహ్మూద్ గారి రచనలు వలస పాలనలో న్యాయం మరియు సంక్షిప్త ప్రభుత్వ వ్యవస్థలను అర్థం చేసుకోవడంలో సహాయపడతాయి.ప్రముఖ వృత్తి మరియు రాజకీయ పయనంజోహ్రాన్ సాధారణ రాజకీయ మార్గాల నుండి భిన్నంగా ప్రవేశించాడు. ఎన్నికకు ముందుగా క్వీన్స్ లో హౌసింగ్ కౌన్సిలర్‌గా పని చేసి, అద్దె పెరుగుదల వల్ల ఇళ్ల కోల్పోవడంతో బాధపడుతున్న ప్రజలకు సహాయం చేశాడు. ఈ ప్రత్యక్ష అనుభవం ఆయన రాజకీయ లక్ష్యాలను ప్రజల అవసరాలపై ముడిపెట్టింది.ఇది కాకుండా, ఆయన సంఘటనలకూ, ప్రజల చైతన్య పెంపొందింపుకూ సమగ్రంగా పనిచేశారు. వివిధ భాషలు, సంస్కృతుల ప్రజలను ఏకమై మంచి సేవల కోసం పోరాడేలా చేసిన సామర్థ్యం ఆయనకు ఉంది. రాజకీయాల్లో యువతను ఆకర్షించేందుకు హిప్ హాప్, కళల సహాయంతో సామాజిక సమస్యలను ప్రస్తావించారు.2020లో, డెమోక్రటిక్ సోషలిస్ట్స్ ఆఫ్ అమెరికా తరపున క్వీన్స్ నుండి అసెంబ్లీకి పోటీ చేసి, నాలుగు సార్లు విజయం సాధించిన ప్రస్తుత ఎమ్మెల్యేను ఓడించడం ద్వారా ఆయన ప్రతిభను సాక్ష్యం చేశారు. ఇది రాజకీయ శక్తుల మార్పునకు సంకేతం.అసెంబ్లీ సభ్యుడిగా, ఆయన అద్దె నియంత్రణ, విద్య, ఆరోగ్య సేవల విస్తరణ, ఉచిత రవాణా, ధనికుల పన్నుల విధానం వంటి ప్రగతి సాధనలకు దృష్టిపెట్టారు. ప్రభుత్వ సేవలు అందరికీ అందాలి అనే సంకేతం ఆయన ప్రచారంలో స్పష్టంగా ఉంటుంది.రాజకీయ తత్వశాస్త్రం మరియు సామాజిక ప్రభావంజోహ్రాన్ భారతీయ సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య భావాల నుంచి స్ఫూర్తి పొందారు. ముఖ్యంగా డా. బి.ఆర్. అంబేద్కర్ వారసత్వాన్ని తరచూ సూచిస్తారు. వర్గ వివక్షలను తొలగించి, సామాజిక సమానత్వాన్ని సాధించాలన్న ఆశయాలు ఆయన రాజకీయ సిద్ధాంతాల్లో ఉన్నాయి.ఆయన ప్రచారం సంస్కృతిగర్వం మరియు ప్రగతి భావాలను కలిపి, సాంప్రదాయ భావాలను వదలకుండా కూడా ఆధునిక రాజకీయాల్లో ముందంజ వేసే శక్తిని చూపిస్తుంది. ఆయన మౌలిక హక్కులపైన, ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కులకూ, దుర్వినియోగాలకు వ్యతిరేకంగా నిలబడతారు.భారతీయ వలస సమాజం కోసం ప్రాముఖ్యతభారతీయ వలస కమ్యూనిటీకి జోహ్రాన్ అభ్యర్థిత్వం ఒక స్ఫూర్తి మరియు గుర్తింపు. ఆయన విజయంతో, భారతీయ యువత ప్రపంచ రాజకీయాల్లో తమ స్థానం ఏర్పరుచుకునే అవకాశాన్ని చూస్తున్నారు. సంస్కృతిని విడిచిపెట్టకుండా నాయకత్వంలో ముందడుగు వేయగలడనే సందేశాన్ని ఇస్తున్నారు.నవంబర్ ఎన్నికల్లో విజయం సాధిస్తే, న్యూయార్క్ తొలి భారతీయ-అమెరికన్ మేయర్ గా చరిత్ర సృష్టిస్తారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న వలస భారతీయులకు గర్వకారణం.ముగింపుజోహ్రాన్ మమ్దానీ కథ కేవలం రాజకీయ పోటీ కాదు. భారతీయ సాంస్కృతిక విలువలు, న్యాయం, సహనం, ఆశల కలయిక. న్యూయార్క్ లోని వైవిధ్యభరిత సమాజంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకొని, 21వ శతాబ్దపు నాయకత్వాన్ని నిర్వచిస్తున్న వ్యక్తి.ఈ భారతీయ యువకుడు ప్రపంచ వేదికపై మరొక గొప్ప నగరాన్ని నడిపేందుకు సిద్ధంగా ఉన్నప్పుడు, ఆయన కథ లక్షల మందికి స్ఫూర్తినిచ్చే దారిగా నిలుస్తుంది. సంస్కృతి గర్వం మరియు సామాజిక మార్పు కలిసి నడవగలదని ఆయన నిరూపిస్తున్నారు. సాధారణ ప్రజల కలలు ఎంత గొప్ప మార్పులకు దారి తీస్తాయో జోహ్రాన్ మమ్దానీ కథ మనందరికీ తెలియజేస్తోంది.

## పూజారి,జూనియర్ అసిస్టెంట్ చక్రపాణిని విధుల్లో నుంచి డిస్మిస్ చేయాలి

### జిల్లా విచారణ ప్రత్యేక అధికారి కి ప్రజాసంఘాల నాయకుల మెమోరాండం అందజేత

సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా




మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ చక్రపాణి విధుల నుంచి డిస్మిస్ చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా విచారణ ప్రత్యేక అధికారి జాన్ సుధాకర్ కు ప్రజా సంఘాల నాయకులు మెమోరండం అందజేశారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ గత సంవత్సరం ఆగస్టు నెలలో ముడుమాల్ గ్రామంలోని దళిత యువకుడు ఓబులేసు పెళ్లిని యాదవేంద్ర స్వామి ఆలయంలో పెళ్లి చేయాలని పెద్దలు నిర్ణయించగా ఇట్టి పెళ్లిని యాదవేంద్ర స్వామి ఆలయ పూజారి అయినటువంటి చక్రపాణి నిరాకరించి అవమానపరిచిన పూజారిని విధుల నుంచి డిస్మిస్ చేయకుండా ఆరు నెలల సస్పెన్షన్ వేటువేసి తిరిగి మళ్ళీ ఇంతకు ముందున్న స్థానంలోనే కొనసాగించడం అంటే ముడుమల్ దళిత,ప్రజా సంఘాల పోరాటాన్ని అవమానపరచడమే అవుతుందని జిల్లా విచారణ ప్రత్యేక అధికారి జాన్ సుధాకర్ కు ప్రజా సంఘాల నాయకులు అన్నారు. సామాన్యంగా ఆరోపణలపై సస్పెండ్ అయిన అధికారులను సస్పెండ్ అయిన చోటునే కాకుండా మరి ఎక్కడైనా విధుల్లోకి తీసుకోవడం జరుగుతుందని కానీ ఇక్కడ అలా జరగకుండా పూజారి చక్రపాణి ఒక బ్రాహ్మణుడైనందుకే తిరిగి సస్పెన్షన్ కి గురైన దగ్గరే విధుల్లోకి తీసుకోవడం జరిగిందని కాబట్టి వెంటనే చక్రపాణిని విధుల్లో నుంచి డిస్మిస్ చేయాలని డిమాండ్ చేయడం చేశారు. అంతేకాకుండా రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వ ఉద్యోగాన్ని చేస్తూ దళితుల పెళ్లిని ఆలయంలో జరగకుండా అవమానపరిచి పూజారి చక్రపాణి పై అధికారులు అలసత్వాన్ని వీడాలని డిమాండ్ చేస్తూ దళిత యువకుడు ఓబులేష్ కి న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వాన్ని మోసం చేస్తూ ఏకకాలంలో దేవదాయ శాఖలోనూ మరియు ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గాను విధులు నిర్వహిస్తున్న పూజారి చక్రపాణి విషయంలో ప్రభుత్వం వెంటనే కఠినమైన చర్యలు చేపట్టాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, కుల నిర్మూలన పోరాట సమితి ప్రధాన కార్యదర్శి బి కృష్ణ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా కన్వీనర్ జీర్గల్ నగేష్, కుల నిర్మూలన పోరాట సమితి ఉపాధ్యక్షులు టి లింగన్న, అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ నాయకులు తల్వార్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కు సన్మానం చేసిన మండల బిజెపి మాజీ

### ఎంపీపీ సగరం శామలమ్మ, ఉమ్మడి మండల అధ్యక్షుడు నల్లే నర్సప్ప

సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా



మాగనూర్ మండల కేంద్రానికి ఎంపీడీఓ గా బదిలీపై వచ్చిన శ్రీనివాస్ కు బుధువారం ఉమ్మడి మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ ఎంపీపీ సగరం శామ లమ్మ, ఉమ్మడి మండల అధ్యక్షుడు నల్లే నర్సప్ప మాట్లాడుతూ ప్రతేక అధికారుల పాలనలో మాగనూర్ మండలంలోని వివిధ గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని అన్నారు. కాబట్టి అభివృద్ధికీ ప్రతేకంగా శ్రద్ధ వహించాలని ఎంపీడీఓ ను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కనకరాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, వాకిటి మల్లేష్, ప్రధాన కార్యదర్శి కరిమని తిమ్మప్ప, మాజీ సర్పంచ్ నర్సింహా, మండల నాయకులు గణేష్ బూత్ అధ్యక్షులు బంగి అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం అందిస్తూ పాఠాలు బోధించాలి -కలెక్టర్

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తూ పాఠాలు బోధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు వివరాలు ఆరా తీశారు. పిల్లలకు అందిస్తున్న కోడిగుడ్లు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ పాఠాలు బోధించాలని సూచించారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలలో తరగతులను పరిశీలించారు. స్కూల్ లో ప్రధానోపాధ్యాయుడు విధులకు హాజరు కాకపోవడంతో పరిశీలించి, విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్ ను కలెక్టర్ ఆదేశించారు.



# స్వతంత్ర భారత చరిత్రలో ఎమర్జెన్సీ చీకటి అధ్యాయం

## అప్పటి కాంగ్రెస్ అధికార దాహానికి నిదర్శనం-జనసేనాని, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

**అమరావతి,జూన్25(సమయజ్యోతి):**

1975 జూన్ 25న విధించిన ఎమర్జెన్సీ స్వతంత్ర భారతదేశ చరిత్రలో అత్యంత చీకటి అధ్యాయాలలో ఒకటని.. ఇది కేవలం ఒక రాజకీయ సంఘటన కాదు.. ఇది రాజ్యాంగానికి ప్రత్యక్ష ద్రోహమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం.. అప్పటి కాంగ్రెస్ నాయకత్వం అధికార దాహానికి చిహ్నమని అన్నారు. పత్రికలను అణచివేశారని, ప్రతిపక్షాల గొంతు నొక్కివేశారని, ప్రాథమిక హక్కులను నిలిపివేశారని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్, అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్.కె.అద్వానీ, జార్జ్ ఫెర్నాండెజ్, మొరార్జీ దేశాయ్ వంటి గొప్ప నాయకులు అనేక మంది ప్రజాస్వామ్య రక్షణ కోసం నిలబడి జైలు పాలయ్యారని పవన్ కల్యాణ అన్నారు. ఈ రాజ్యాంగ ద్రోహానికి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నియంతృత్వానికి వ్యతిరేకంగా నిర్భయంగా నిలబడి మన ప్రజాస్వామ్య గౌరవాన్ని నిలబెట్టిన వారి త్యాగాలను గుర్తు చేసుకోవడానికి 'సంవిధాన్ హత్య దివస్'ను పాటిస్తామని అన్నారు. అణచివేతకు వ్యతిరేకంగా నిలబడిన నాయకుడు చేసిన త్యాగాలను, వారి గొంతులను అణచివేసిన లక్షలాది మంది వేదనను గుర్తుచేసుకుందామన్నారు. నేటికీ, రాజకీయాల పేరుతో మన రాజ్యాంగాన్ని రాజీ చేసే ఏ ప్రయత్నానికైనా దూరంగా ఉండాలని పవన్ కల్యాణ్ అన్నారు. యాభై సంవత్సరాల క్రితం 1975లో అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 21 నెలల పాటు దేశంలో అత్యయికస్థితిని (ఎమ్జ్గ÷న్సీ) విధించారు. ఆమె తీసుకున్న ఈ నిరంకుశ నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళనలు రేకెత్తించింది. భారతదేశం వలస పాలన సంకెళ్లను తెంచుకున్న తర్వాత, మన ప్రజాస్వామ్యానికి ఎమర్జెన్సీ రూపంలో తీవ్రమైన ముప్పు ఎదురైంది. రాజకీయ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలందరి జీవితాలలో అది చేదు సమయం. ప్రతిపక్ష నాయకులను అణచివేయడమే లక్ష్యంగా ఇందిరాగాంధీ యంత్రాంగం పనిచేసింది. వందలాది ప్రతిపక్ష నేతలను, వేల మంది కార్యకర్తలను కారాగారాల్లో



నిర్బంధించింది. పౌరహక్కులకు, ప్రాథమిక హక్కులకు పాతరేసింది. భావప్రకటన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని హరించివేసింది. శాంతియుతంగా నిరసనలు తెలియజేయడానికి కూడా ఎక్కడా ఎవరూ గుమిగూడడానికి వీల్లేకుండా చేసింది. పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేసింది. సెన్సార్‌షిప్ విధించింది. ఆఖరుకు న్యాయవ్యవస్థ స్వతంత్రతకు కూడా క్లళెం వేయడానికి ప్రయత్నించింది. చెప్పినట్లు నడచుకునే న్యాయమూర్తులను, సీనియారిటీని కాదని ఎంచుకుంది. ఇవన్నీ మునుపెన్నడూ లేని నిరంకుశ చర్యలు. ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా పరిణమించే ఒక ప్రమాదకర ధోరణికి ఇందిరాగాంధీ మార్గం వేశారని గుర్తు చేశారు.

# విశిష్ట రాజ్యాంగంతో విశ్వగురుగా అఖండ భారత్

**ప్రజాస్వామ్య స్ఫూర్తితో యువత ముందడుగు వేయాలి**

**రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిద్దీ**

**సంవిధాన్ హత్యా దివస్ ర్యాలీలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ,జూన్25(సమయజ్యోతి):**

విశిష్ట రాజ్యాంగంతో బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థతో భారత్‌కు విశ్వగురుగా ఎదిగే సత్తా ఉందని.. ఇందుకు ప్రతిఒక్కరూ ముఖ్యంగా యువత మద్దతుతో ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. దేశంలో అత్యవసర పరిస్థితి విధించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం సంవిధాన్ హత్యా దివస్ నేపథ్యంలో విజయవాడ పాత జీజీహెచ్ వద్ద జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రత్యేక ర్యాలీని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు..సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు,అధికారులతో కలిసి ప్రారంభించారు. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి.. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేద్దాం.. చీకటి రోజులు రానివ్వం.. రానివ్వం, చేయిచేయి కలుపుతాం.. ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిచెబుతాం.. అంటూ ప్రజాస్వామ్య వాదులు, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది చేసిన నినాదాలతో ఆసుపత్రి దారిపొడుగునా ర్యాలీ హోరెత్తింది. ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిచెప్పేలా, ఎమ్జ్గ÷న్సీ నాటి పరిస్థితులపై అవగాహన కల్పించేలా కళాకారుల ప్రదర్శనలు దేశభక్తిని, రాజ్యాంగ విలువల గొప్పదనాన్ని ప్రతిబింబింపజేశాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతలు బలమైన, అత్యున్నత రాజ్యాంగాన్ని మనకు గొప్ప బహుమతిని ఇచ్చారని.. రాజ్యాంగ ఔన్నత్యంపై ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు, రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్న విషయాన్ని తెలియజేసేందుకు సంవిధాన్ హత్యా దివస్.. ప్రజాస్వామ్య యాత్రను నిర్వహించినట్లు తెలిపారు. ఎమ్జ్గ÷న్సీ పరిస్థితులు భావప్రకటనా స్వేచ్ఛకు, ప్రాథమిక హక్కులకు ఎలా భంగం కలిగించాయో, మానవ హక్కుల ఉల్లంఘనకు ఏ విధంగా కారణమయ్యాయనే విషయాలపై అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. ఎన్నో ప్రాణ త్యాగాల ఫలితమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ఎమర్జెన్సీ వంటి చీకటి రోజులు మరెప్పుడూ రాకూడదని గొంతెత్తుదామని.. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకునేందుకు చేయిచేయి కలుపుతూ ముందడుగు వేద్దామని పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు. ఎంతో శ్రమ, పరిశోధన చేసి బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ ఎంతో ఘనమైన రాజ్యాంగాన్ని అందించారని,




దురదృష్టవశాత్తు ఎమ్జ్గ÷న్సీ విధించడం ప్రజలను కలచివేసిందని పేర్కొన్నారు. ఎందరో ప్రజాస్వామ్య వాదులు జైల్లో మగ్గాల్సిన పరిస్థితి ఎదురైందని.. ఇలాంటి సందర్భాలు మరెప్పుడూ రాకూడదని పేర్కొన్నారు. సహనశీల దేశంలో మానవ హక్కుల ఉల్లంఘన పరిస్థితి ఎదురుకాకూడదని సీపీ రాజశేఖర బాబు అన్నారు. ఏడాదిపాటు ప్రత్యేక కార్యక్రమాలు: రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు మాట్లాడుతూ 1975, జూన్ 25న దేశంలో అత్యవసర పరిస్థితి విధించారని.. దీంతో పౌర హక్కులు, పత్రికాస్వేచ్ఛ హరించబడిందని పేర్కొన్నారు. మన దేశం ప్రజాస్వామ్యానికి పెట్టని కోట అని, ప్రజాస్వామ్య పరిరక్షణకు అహర్నిశలు కృషిచేద్దామని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పరిఢవిల్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషిలో భాగంగా ఈ రోజు నుంచి ఏడాదిపాటు ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా యువజన సంక్షేమ అధికారి యు.శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, పర్యాటక అధికారి ఎ.శిల్ప, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, క్రీడల అభివృద్ధి అదికారి ఎస్ఏ అజీజ్, డీసీపీ కేజీవీ సరిత, వివిధ కళాశాలల విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

# హైకోర్టు తీర్పు మేరకు స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

## ఇంతకాలం ఎన్నికలు దాటవేయడం సరికాదు - బిజెపి ఎంపి డాక్టర్ లక్ష్మణ్ డిమాండ్

**న్యూఢిల్లీ,జూన్25(సమయజ్యోతి):**

తెలంగాణ హైకోర్టు తీర్పు మేరకు స్థానిక సంస్థల ఎన్నికలను రేవంత్ ప్రభుత్వం నిర్వహించాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ 30వ తేదీలోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిందని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకుండా రేవంత్ సర్కార్ చోద్యం చూస్తోందని విమర్శించారు. బుధవారం ఢిల్లీ వేదికగా మీడియాతో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. సర్పంచ్‌ల బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో సర్పంచ్‌లు అప్పులు చేసి గ్రామాల్లో పనులు చేశారని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ గుర్తుచేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, తప్పించుకోవద్దని అన్నారు. పార్టీల పరంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రేవంత్‌రెడ్డి అనడం బీసీలను మోసం చేయడమేనని విమర్శించారు. కులగణన పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. తూతూమంత్రంగా బీసీ కులగణన చేశారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రప్రభుత్వం నుంచి రావాల్సిన రూ. 2 వేల కోట్ల నిధులు ఆగిపోయాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. 42 శాతం రిజర్వేషన్లపై రేవంత్‌రెడ్డి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. తెలంగాణ కులగణనలో 90 శాతం ముస్లింలను బీసీల్లో చేర్చి, నిజమైన బీసీలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం భూములు అమ్మకుండా చూడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల భూములను వెనక్కి అడుగుతున్న తెలంగాణ ప్రభుత్వం వాటిని అమ్మాలని భావిస్తుందా అని నిలదీశారు. ముందుగా తెలంగాణ ప్రభుత్వం భూముల అమ్మకాన్ని మానుకోవాలని హితవు పలికారు. తెలంగాణ భూముల అమ్మకాన్ని అడ్డుకొని తీరుతామని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ హెచ్చరించారు. బీసీ కులగణన హైదరాబాద్‌లో జరగలేదని రేవంత్ ప్రభుత్వం చెబుతోందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు 9వ షెడ్యూల్‌లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే పరిశీలిస్తుందని సూచించారు. కాళేశ్వరం కమిషన్ సీరియల్‌గా నడుస్తోందని ఆరోపించారు. తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర పూర్తి అయిందని గుర్తుచేశారు. ఫోన్ ట్యాపింగ్ తాను బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా ఉన్నప్పటి నుంచి జరిగి ఉండొచ్చని.. తాను అప్పుడు పెద్దగా పట్టించుకోలేదని అన్నారు. ఫార్ములా ఈ రేసు, ఫోన్ ట్యాపింగ్ కేసులు ఏడాది కాలం నుంచి సాగదీస్తున్నారని విమర్శించారు. అసలు ఈ కేసులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ఈ ఫార్ములా రేస్ కేసులను సీబీఐ లాంటి దర్యాప్తు సంస్థలకు



ఇవ్వాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# హస్తకళలపై సావనీర్ డిజైన్ పోటీలు

## లేపాక్షి ఛైర్మన్ డా. పి.హరిప్రసాద్.

**విజయవాడ,జూన్25(సమయజ్యోతి):**

చేనేత హస్త కళాకారులు, కార్మికులు, డిజైన్స్, చేతిపనుల పట్ల మక్కువ కలిగి సృజనాత్మక అభిరుచి కలిగిన ఔత్సహికుల నుండి హస్తకళల పై సావనీర్ డిజైన్ పోటీలలో పాల్గొనేందుకు దరకాస్తులు కోరుతూ అవకాశం కల్పిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, స్టేట్ హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని సాంప్రదాయ హ్యాండీక్రాఫ్ట్‌లు, హ్యాండ్లూమ్స్‌లలో కొత్త సావనీర్ డిజైన్లను సృష్టించేందుకు జాతీయ డిజైన్ సంస్థ రాష్ట్ర స్థాయి డిజైన్ పోటీలను నిర్వహించన్నట్లు ఆయన తెలిపారు. 8 సంవత్సరాల వయస్సు పైబడి రాష్ట్రానికి చెందిన కళాకారులు, వీవర్స్, డిజైనర్లు, విద్యార్థులు ప్రజలు పోటీలలో పాల్గొన వచ్చునని తెలిపారు. హస్తకళలపై సామర్థ్యాన్ని పెంచడం, సాంప్రదాయ కళాకృతులు, ఆధునిక డిజైన్లను కలిపిన కొత్త ఆలోచనలను ప్రోత్సహించేందుకు పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. హ్యాండీక్రాఫ్ట్స్‌కు సంబంధించి ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన కొండపల్లి బొమ్మలు, అనకాపల్లి జిల్లాకు చెందిన ఎటికొప్పాక బొమ్మలు, తిరుపతి జిల్లాకు చెందిన చెక్కతో చెక్కవేతనం, కృష్ణా జిల్లాకు చెందిన కళంకారి బ్లాక్ ప్రింట్స్, శ్రీసత్య సాయిజిల్లాకు చెందిన చర్మపప్పేట్రీ అంశాలపై ధర్మవరం సిల్క్, ఉప్పాడ సిల్క్, వైస్ట్ కోట్స్, మంగళగిరి, బందర్, రాజమహేంద్రవరం, కృష్ణ, తూర్పు గోదావరి జిల్లాల హ్యాండ్లూమ్స్‌లపై పోటీలను నిర్వమిస్తున్నట్లు తెలిపారు. హ్యాండీక్రాఫ్ట్స్ ఆంధ్రప్రదేశ్ సావనీర్‌లలో న్యూమాటిక్, ఆటోమేషన్, కొత్త డిజైన్లను హ్యాండ్లూమ్స్‌లో పాల్స్, స్కార్ఫ్స్, టైస్, వైస్ట్ కోట్స్ వంటి ఉపయుక్త వస్తువులను పరిచడం చేయాలన్నదే పోటీల ప్రధాన ఉద్దేశమన్నారు. ÷రిలిటీలలో వివిధ విభాగాలకు చెందిన ముగ్గురు ఉత్తమ విజేతలకు నగదు బహుమతులు ఇవ్వడం జరుగుతుందని, హ్యాండీక్రాఫ్ట్స్, హ్యాండ్లూమ్స్‌లలో ఒక్కొక్క విభాగంలో ఐదుగురు మొత్తంగా పదిమందికి మొదటి బహుమతిగా 25 వేల రూపాయలు, రెండవ బహుమతిగా 15 వేల రూపాయలు, మూడవ బహుమతిగా 10 వేల రూపాయలను పారితోషకంగా అందించడం జరుగుతుందన్నారు. జూలై 16వ తేదీ లోగా కొత్తగా సృష్టించిన సావనీర్ సమూనాలను రాష్ట్రంలోని సమీప లేపాక్షి, ఆప్కో షోరూమ్‌లలో సమర్పించాలన్నారు. పోటీల పక్రియను లేపాక్షి వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం విశ్వ పర్యవేక్షిస్తారన్నారు.

# మైనార్టీ సంక్షేమ పథకాలపై షబ్బీర్ అలీ సమీక్ష సమావేశం

**సమయజ్యోతి న్యూస్ హైదరాబాద్ బ్యూరో**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మైనార్టీ సంక్షేమ పథకాలపై బుధవారం తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మైనార్టీ సంక్షేమ పథకాలపై సమీక్షా సమావేశం జరిపారు. సమావేశంలో మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహిర్ బిన్ హమ్దాన్, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, టీఎంఆర్ఈఐఎస్ అధ్యక్షుడ ఫహీమ్ ఖురేషీ, హజ్ కమిటీ ఛైర్మన్ ఖుస్రో పాషా బియాబానీ, గ్రంథాలయాల ఛైర్మన్ ప్రొఫెసర్ రియాజ్, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి బి. అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కు మల్లును ఆయన ఛాంబర్‌లో కలిశారు.



# అతిసార వ్యాధి నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

## అదనపు కలెక్టర్ అంకిత్

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

అతిసార వ్యాధి నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్, ప్రభుత్వ యంత్రాంగానికి పిలుపునిచ్చారు. ఆయన నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వైద్యాధికారి రాజశ్రీ, జిల్లా టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వైద్యశాఖ సమన్వయంతో అతిసార వ్యాధి నియంత్రణపై పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో చేతుల పరిశుభ్రత, ఓఆర్ఎస్ ద్రావణం తయారు చేసే విధానంపై అంగన్వాడీ కార్యకర్తలకు వివరించాలన్నారు. శుద్ధి చేసిన నీటినే త్రాగాలని, ప్రతి గ్రామంలోని నీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని, క్రమం తప్పకుండా వాటిని శుభ్రపరచాలన్నారు. సంబంధిత వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రజల్లో విస్తృతమైన అవగాహన కలిగిస్తూ అతిసార వ్యాధి నియంత్రణపై ముద్రించిన పోస్టర్లు ప్రదర్శించాలని సూచించారు. ఓఆర్ఎస్, జింక్ మాత్రలు ప్రతి అంగన్వాడి కేంద్రం, పాఠశాలల్లో అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంను జూలై వరకు నిర్వహిస్తూనే ఈ సీజన్ అక్టోబర్ వరకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉండే మురికివాడల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టి అతిసార వ్యాధితో పాటు కిటకజనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ లాంటి వాటిని అరికట్టే చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా స్టాఫ్ డయేరియా క్యాంపెయిన్ పై ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్ మాట్లాడుతూ స్టాప్ డయేరియా క్యాంపెయిన్ జిల్లాలో పకడ్బందీగా నిర్వహించటానికి చక్కని ప్రణాళికతో వివిధ శాఖల సమన్వయంతో ముందుకు తీసుకెళ్లి ప్రతి గ్రామంలో అతిసార వ్యాధితో ఏ ఒక్కరూ మరణం చె%శీ%దకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో డిఆర్ డిఓ సాయ గౌడ్, డీడబ్ల్యూఓ రసూల్ బి, ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఈఈ ధర్మేందర్, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు, పిఓలు రాజు, సుప్రియ, సానిటరీ ఇన్స్పెక్టర్ షాదుల్లా, సిడిపిఓ సౌందర్య, డిపిహెచ్ఎన్ఓ స్వామి సులోచన, డి హెచ్ ఈ హెచ్ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, రాజా బాబు, సచిన్, తరుణ్, వినోద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.






# భారత్ ఓటమికి ఈ 5 తప్పిదాలే కారణం!

ఇంగ్లాండ్ పర్యటనలో భారత్ తొలి టెస్టులోనే ఊహించని ఓటమిని ఎదుర్కొంది. హెడ్డింగ్లీలో టెస్ట్ ఓటమితో శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో యువ భారత్‌కు కఠిన పరీక్ష ఎదురైంది. బ్యాటింగ్‌లో ఐదు సెంచరీలు వచ్చాయి. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు కూడా చేశారు. అయినా చివరికి విజయం మాత్రం ఇంగ్లాండ్ చేతికి వెళ్లింది. మ్యాచ్ మొత్తాన్ని గమనిస్తే టీమ్‌ఇండియా కొన్ని కీలక దశల్లో చేసిన పొరపాట్లు కూడా ఓటమికి ముఖ్య కారణం. అయితే ఈ మ్యాచ్?లో భారత్ ఓడిపోవడానికి పలు కారణాలున్నాయి. భారత తొలి ఇన్నింగ్స్‌లో 430/3 వద్ద పటిష్టంగా కనిపించింది. ఆ దశలో స్కోరు 600కు తీసుకెళ్లాల్సింది. కానీ, ఒక్కసారిగా కుప్పకూలిపోయి 471 వద్దే ఆగిపోయింది. ఆఖరి ఏడు వికెట్లకు కేవలం 41 పరుగులే రావడం బిగ్ షాక్. రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే కథ. పంత్, రాహుల్ చక్కగా ఆడినా 333/5 వద్ద ఉన్న భారత్, చివరికి 364కే ఆలౌటైంది. సాయి సుదర్శన్ డెబ్యూట్‌లో నిరాశపరిచాడు. మిడిలార్డర్, అలాగే ఆ తరువాత బ్యాటింగ్ లైనప్ విఫలమవడంతో మ్యాచ్ ఫలితాన్ని ప్రభావితం చేసింది. ఇంగ్లాండ్ బ్యాటర్లు కీలక దశల్లో కొన్ని పొరపాట్లు చేశారు. తొందరపాటులో షాట్స్ ఆడగా మంచి క్యాచ్‌లు వచ్చాయి. కానీ, భారత ఫీల్డర్లు వాటిని వదిలేశారు. జైస్వాల్ ఒక్కడే నాలుగు క్యాచ్‌లు నేలపాలు చేశాడు. ముఖ్యంగా బెన్ డకెట్ 97 వద్ద ఉన్నప్పుడు వదిలేసిన క్యాచ్ మ్యాచ్‌ను మలుపు తిప్పిందని చెప్పవచ్చు. ఆ లైఫ్ తర్వాత 149 పరుగులు చేసి మ్యాచ్ హీరోగా నిలిచాడు. పంత్ సైతం కీపింగ్‌లో జాగ్రత్త లేకుండా కనిపించడంతో భారత ఫీల్డింగ్ మొత్తం నిలదొక్కుకోలేకపోయింది. బుమ్రా మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీసి ఇంగ్లాండ్ బ్యాటర్లకు బ్రేక్స్ వేశాడు. కానీ రెండో ఇన్నింగ్స్‌లో ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. సిరాజ్ ప్రభావం చూపలేకపోయాడు. శార్దూల్ అంచనాలను అందుకోలేకపోయాడు. ప్రసీద్ అన్ ఫిట్‌గానే కనిపించాడు. ఓ లెగ్ స్పిన్నర్ లేదా పేసర్ మించి ఉండాల్సింది కానీ, జట్టు కూర్పులో ఆ లోటు స్పష్టంగా కనిపించింది. ప్రత్యామ్నాయాలు లేకపోవడం భారత్‌కు చిక్కు తెచ్చింది. భారత బౌలింగ్?లో బుమ్రాపై ఆధారపడటం అనేది పెద్ద లోపంగా మారింది. మొదటి ఇన్నింగ్స్‌లో మెరుపులు మెరిపించిన అతను, రెండో ఇన్నింగ్స్‌లో దూకుడు తగ్గింది. ఇంగ్లాండ్ టాపార్డర్ అతడిని ఎదుర్కొన్నాక మిగతా బౌలర్లు పూర్తిగా బలహీనంగా మారిపోయారు. బుమ్రా పని చేయనపుడు భారత్ ఆట వెలవెలబోయింది. ఇంగ్లాండ్ ఈ మ్యాచ్‌ను చాలా బాగా ప్లాన్ చేసుకుంది. టాపార్డర్ నిలకడగా ఆడింది. తొలి ఇన్నింగ్స్‌లో పాప్ సెంచరీ, బ్రూక్ అర్ధ సెంచరీతో 465 పరుగులు చేశాడు. నాలుగో ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్? 371 లక్ష్యాన్ని మంచి కాన్ఫిడెన్స్?తో ఛేధించింది. ఒకవైపు డకెట్ భారీ సెంచరీ, మరోవైపు క్రాలీ, రూట్ హాఫ్ సెంచరీలు మ్యాచ్?కు టర్నింగ్ పాయింట్లు అయ్యాయి. టీమ్‌ఇండియా తడబాటు సమయంలో ఇంగ్లాండ్ సాఫీగా విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్ ఓటమి పెద్ద వైఫల్యం కాకపోయినా, చాలా స్పష్టమైన సందేశాలు ఇచ్చింది. యువ టీమ్ ఉన్నా, అవకాశాలు కోల్పోవడంలో అనుభవ లోటు కనిపించింది. ఫీల్డింగ్ మెరుగుపరచాలి. బ్యాటింగ్‌లో మిడిల్ ఆర్డర్ బలోపేతం చేయాలి. ఒక బౌలర్‌పై ఆధారపడే బదులు, పేస్, స్పిన్ బలాన్ని సమంగా బ్యాలెన్స్ చేయాల్సిన అవసరం ఉంది. ఇక తదుపరి బర్మింగ్హామ్‌లో జరిగే రెండో టెస్టులో భారత్ తిరిగి పుంజుకోవాలంటే ఈ పొరపాట్లు జరగకుండా కాస్త జాగ్రత్తగా ఆడాల్సిందే.



# చెత్తరికార్డును మూటగట్టుకున్న గిల్..!!

లీడ్స్‌లోని హెడింగ్లీలో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ భారత్‌ను ఘోరంగా ఓడించింది. 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లోని ఈ మొదటి మ్యాచ్ చివరి రోజు చివరి సెషన్ వరకు ఉత్కంఠభరితమైన పోటీని చూసింది. ఇంగ్లాండ్ 371 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి 5 వికెట్లు మిగిలి ఉండగానే విజయం సాధించింది. ఇది ఇంగ్లాండ్ గడ్డపై టెస్ట్ క్రికెట్‌లో రెండవ అత్యధిక విజయవంతమైన పరుగుల వేట అని చెప్పవచ్చు. ఇంగ్లాండ్ ఓపెనర్ బెన్ డకెట్ చివరి రోజున 149 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి ఇంగ్లండ్ విజయానికి పునాది వేశాడు. ఇప్పుడు భారత్ 148 సంవత్సరాల టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒకే మ్యాచ్‌లో ఐదుగురు బ్యాట్స్‌మెన్ నుండి సెంచరీలు సాధించినప్పటికీ ఓటమిని ఎదుర్కొన్న మొదటి జట్టుగా నిలిచింది.రిషబ్ పంత్ రెండు ఇన్నింగ్స్‌లలోనూ సెంచరీలు (134, 118) సాధించగా.. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ (147), యశస్వి జైస్వాల్ (101), కేఎల్ రాహుల్ (137) కూడా సెంచరీలు చేశారు. కానీ ఈ సెంచరీలన్నీ కూడా వృధా అయ్యాయి. ఈ ఓటమితో శుభ్‌మాన్ గిల్ కెప్టెన్‌గా తన తొలి టెస్ట్ మ్యాచ్‌ను కూడా కోల్పోయాడు. ఈ మ్యాచ్ అనేక చారిత్రక రికార్డులను సృష్టించింది. ముఖ్యంగా ఓటమి ఉన్నప్పటికీ భారత బ్యాటింగ్ పరంగా...అత్యధిక వ్యక్తిగత సెంచరీలు చేసిన జట్టుగా భారత్ కొత్త రికార్డును సృష్టించింది. రెండు ఇన్నింగ్స్‌లలో సెంచరీలు చేసిన యశస్వి జైస్వాల్, శుభ్‌మాన్ గిల్, కెఎల్ రాహుల్, రిషబ్ పంత్ లు మంచి ఆటతీరు కనబరిచారు. భారత జట్టు మొత్తం 5 సెంచరీలు చేసింది. ఇది ఓడిపోయిన జట్టు సాధించిన విజయం అని చెప్పవచ్చు. అంతకుముందు ఈ రికార్డు 1928/29లో ఆస్ట్రేలియా పేరు మీద ఉంది. ఆ సమయంలో వారు ఇంగ్లాండ్‌పై 4 సెంచరీలు చేశారు. టీమిండియా మొత్తం 835 పరుగులు చేసింది. ఇది టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఓడిపోయినప్పటికీ ఏ జట్టు అయినా చేసిన నాల్గవ అత్యధిక పరుగులు. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. టాప్-4లో ఈ రికార్డు ఇంగ్లాండ్‌పై మూడుసార్లు నమోదు చేసింది. అది కూడా బెన్ స్టోక్స్, బ్రెండన్ మెకల్లమ్ కెప్టెన్సీలో.



# గౌతమ్ గంభీర్‌పై అభిమానులు ఆగ్రహం

ఇంగ్లండ్ పర్యటనను టీమిండియా ఓటమితో ప్రారంభించింది. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా లీడ్స్ వేదికగా మంగళవారం ముగిసిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన టీమిండియా 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. 371 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా కాపాడుకోలేకపోయింది. ఐదో రోజు ఆటలో ఫస్ట్ సెషన్‌లో భారత బౌలర్లు ఒక్క వికెట్ తీయలేకపోయారు. ఓపెనర్లు తొలి వికెట్‌కు 188 పరుగులు జోడించారు. ఆ తర్వాత భారత బౌలర్లు వికెట్లు తీసినా.. ఫలితం లేకపోయింది. ఈ పరాజయం నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అతని అనాలోచిత నిర్ణయాల కారణంగానే టీమిండియా ఓటమిపాలైందని మండిపడుతున్నారు. టీమిండియా గెలిచినప్పుడు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ని కొనియాడి.. ఓడితే శుభ్‌మన్ గిల్‌ను నిందించడం ఏంటని ఫ్యాన్స్ మండిపడుతున్నారు. గంభీర్ పర్యవేక్షణలో టీమిండియా టెస్ట్‌ల్లో వరుస పరాజయాలను ఎదుర్కొంటుంది. జట్టు ఎంపిక సరిగ్గా లేకపోవడం, అనుభవం కలిగిన ఆటగాళ్లను తీసుకోకపోవడంతో టీమిండియా ఓటమిపాలైందని ఫ్యాన్స్ మండిపడుతున్నారు. గౌతమ్ గంభీర్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టీమిండియా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గెలిచింది. కానీ టెస్ట్‌ల్లో ఘోర పరాజయాలను ఎదుర్కొంది. సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో 3-0తో క్లీన్ స్వీప్ అయ్యింది. ఆస్ట్రేలియా గడ్డపై ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని 3-1తో కోల్పోయింది. ఈ పరాజయాలతో డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. గంభీర్ పర్యవేక్షణలో భారత్ గెలిచిన టెస్ట్ సిరీస్ ఒక్కటే. అది కూడా పసికూన బంగ్లాదేశ్‌పై 2-0తో గెలుపొందింది.ఇంగ్లండ్ పర్యటనకు ముందు కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించారు. గంభీర్ కారణంగానే ఈ ఇద్దరు తప్పుకున్నారని కూడా ప్రచారం జరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన భారత్.. తొలి మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో సత్తా చాటింది. 474 పరుగుల భారీ స్కోర్ చేసింది. కానీ బౌలర్ల వైఫల్యం టీమిండియా విజయవకాశాలు దెబ్బతీసింది. లెఫ్టార్మ్ పేసర్ లేకుండా బరిలోకి దిగడం టీమిండియా ఓటమికి కారణమైందని ఫ్యాన్స్ మండిపడుతున్నారు. ప్రసిధ్ కృష్ణ స్థానంలో అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించి ఉంటే ఫలితం మరోలా ఉండేదని అభిప్రాయపడుతున్నారు.విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ తీసుకోకుండా అతనిపై ఒత్తిడి చేయాల్సిందని కామెంట్ చేస్తున్నారు. గంభీర్ పెత్తనం కారణంగానే కోహ్లీ తప్పుకున్నాడని మండిపడుతున్నారు. కెప్టెన్‌గా పెద్దగా అనుభవం లేని శుభ్‌మన్ గిల్‌కు టీమిండియా టెస్ట్ సారథ్య బాధ్యతలు ఇవ్వడం కూడా సరికాదని అభిప్రాయపడుతున్నారు. బౌలింగ్ విభాగం మరీ బలహీనంగా ఉందని, బుమ్రా తప్పా అనుభవం కలిగిన బౌలరే లేదని మండిపడుతున్నారు. గంభీర్ తనకు నచ్చిన ఆటగాళ్లను ఎంపిక చేస్తున్నాడని, హర్షిత్ రాణాను తీసుకోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. గంభీర్ ఇలానే తనకు నచ్చిన నిర్ణయాలు తీసుకుంటే జట్టుకు తీవ్ర నష్టం జరుగుతుందని హెచ్చరిస్తున్నారు.



## తొలి టెస్టు ఓడినా పంత్ ఆల్?టైమ్ రికార్డ్

### ర్యాంకింగ్స్?లో ఏడో ప్లేస్ కు దూసుకొచ్చిన పంత్

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్?లో టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ రిషభ్ పంత్ సత్తా చాటాడు. బుధవారం రిలీజైన టెస్టు ర్యాంకింగ్స్?లో పంత్ కెరీర్ అత్యుత్తమ స్థానం దక్కించుకున్నాడు. ఒక స్థానం మెరుగుపర్చుకున్న పంత్ ప్రస్తుతం 801 రేటింగ్స్?తో ఏడో ప్లేస్?కు దూసుకొచ్చాడు. టీమ్‌ఇండియా ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (851 రేటింగ్స్?) నాలుగో ప్లేస్?లో కొనసాగుతుండగా, ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ (889 రేటింగ్స్?) అగ్ర స్థానాన్ని పదిలం చేసుకున్నాడు.రీసెంట్?గా హెడింగ్లీలో ఇంగ్లాండ్?తో ముగిసిన టెస్టులో పంత్ అద్భుతంగా ఆకట్టుకున్నాడు. రెండు ఇన్నింగ్స్?ల్లోనూ సెంచరీ బాది జట్టుకు గౌరవప్రదమైన స్కోర్ అందించాడు. తొలి ఇన్నింగ్స్?లో 134 రన్స్ చేయగా, రెండో ఇన్నింగ్స్?లో 118 పరుగుల సాధించాడు. దీంతో ఒకే మ్యాచ్?లో రెండు ఇన్నింగ్స్?లోనూ సెంచరీ నమోదు చేసిన రెండో బ్యాటర్?గా రికార్డుల్లోకెక్కాడు. పంత్ కంటే ముందు జింబాబ్వే దిగ్గజ బ్యాటర్ అండీ ఫ్లవర్ ఈ ఫీట్ సాధించాడు. కాగా, టీమ్‌ఇండియా కెప్టెన్ శుభ్?మన్ గిల్ రీసెంట్?గా ఇంగ్లాండ్?పై సెంచరీతో ఏకంగా ఐదు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. గిల్ ప్రస్తుతం 660 రేటింగ్స్?తో 20వ స్థానంలో ఉన్నాడు. ఇక టాప్ 10లో టీమ్‌ఇండియా నుంచి జైస్వాల్, పంత్ ఇద్దరు బ్యాటర్లే ఉన్నారు. మరోవైపు, బౌలింగ్ విభాగంలో భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా 903 రేటింగ్స్?తో టాప్?లోనే ఉన్నాడు. ఇటీవల ఇంగ్లాండ్?పై తొలి ఇన్నింగ్స్?లో ఐదు వికెట్లతో రాణించిన బుమ్రా అగ్రస్థానం పదిలం చేసుకున్నాడు. టాప్ 10లో టీమ్‌ఇండియా నుంచి బుమ్రా ఒక్కడే ఉండడం గమనార్హం. సీనియర్ స్పిన్నర్ రవీంద్ర జడేజా మూడు స్థానాలు దిగజారి, 13వ ప్లేస్ (706 రేటింగ్స్?)కు పడిపోయాడు.

# జోష్ టంగ్ అసాధారణ బౌలింగ్ ప్రదర్శనతోనే విజయందం-ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్



జోష్ టంగ్ అసాధారణ బౌలింగ్ ప్రదర్శనతోనే విజయం సాధించామని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ అన్నాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా లీడ్స్ వేదికగా మంగళవారం ముగిసిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఇంగ్లండ్ 5 వికెట్ల తేడాతో భారత్‌ను ఓడించింది. ఈ గెలుపుతో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన బెన్ స్టోక్స్.. జోష్ టంగ్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు. రెండు ఇన్నింగ్స్‌లో జోష్ టంగ్ అసాధారణ బౌలింగ్ ప్రదర్శనతో మ్యాచ్‌ను తమవైపు మలుపు తిప్పాడని కొనియాడాడు.రెండో ఇన్నింగ్స్‌లో అతని స్పెల్ గేమ్ ఛేజింగ్ మూమెంట్‌గా నిలిచిందన్నాడు. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడంపై విమర్శలు రాగా.. బెన్ స్టోక్స్ సమర్థించుకున్నాడు. 'లీడ్స్‌లో మాకు మధుర జ్ఞాపకాలున్నాయి. వాటికి మరొకటి తోడైంది. ఆఖరి రోజు ఆటలో భారీ లక్ష్యాన్ని చేధించడం, ఈ గొప్ప టెస్ట్‌లో భాగం కావడం అద్భుతం. బంతి వేయకముందే ఏం జరుగుతుందో ఊహించలేం. మనకు ఏది మంచిదనిపిస్తే ఆ నిర్ణయమే తీసుకుంటాం. బౌలింగ్ ఎంచుకునేటప్పుడు గెలవడానికి మాకు ఏది బెస్ట్ ఆప్షనో దానిపై మాత్రమే ఫోకస్ పెట్టాం.ప్రత్యర్థి మెరుగైన ప్రదర్శన చేసే అవకాశం ఉన్నా.. బౌలింగ్ ఎంచుకోవడమే సరైన నిర్ణయం అనిపించింది. తొలి రోజు మొదటి సెషన్‌లో మేం అద్భుతంగా బౌలింగ్ చేశాం. కానీ భారత్ అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. ఈ మ్యాచ్ ఆసాంతం ఏ సమయంలోనూ నేను తప్పుడు నిర్ణయం తీసుకున్నానని ఏ మాత్రం అనుకోలేదు.బెన్ డకెట్ అసాధారణ బ్యాటర్. ఛేజింగ్‌లో ఓపెనింగ్ చేయడం చాలా కష్టం. కానీ జాక్ క్రాలీతో కలిసి బెన్ డకెట్ అసాధారణ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. అది మా విజయానికి గట్టి పునాదిగా మారింది. జాక్ క్రాలీ కూడా నిలకడగా ఆడి విలువైన 60 పరుగులు చేశాడు. ఇద్దరు సమన్వయంతో అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. లక్ష్యాలను ఛేదిస్తే ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుంది. ఈ సిరీస్‌లో మాకు గొప్ప ఆరంభం లభించింది.ఈ మ్యాచ్ గెలవడానికి మా నైపుణ్యం చాలా ఉపయోగపడింది. ప్రతీ సెషన్‌లో పై చేయి సాధించాలనే వైఖరితో బరిలోకి దిగాం. జోష్ టంగ్ స్పెల్స్ మ్యాచ్‌ను మలుపు తిప్పాయి. ఫ్లాట్ వికెట్‌పై కూడా మా బౌలర్లు ప్రభావం చూపారు. మరోసారి లీడ్స్ వికెట్ ఆఖరి రోజు బాగుంటుందనే విషయం స్పష్టమైంది. మంచి వైఖరితో బరిలోకి దిగడం ముఖ్యం. ఈ మ్యాచ్‌లో మేం అదే చేసి గెలిచాం. టాపార్డర్‌కు బౌలింగ్ చేయడానికి మేం పడిన కృషి ఫలించింది. లోయరార్డర్‌ను టంగ్ కుప్పకూల్చాడు. ఈ సిరీస్‌లో గొప్ప ఆరంభం దక్కడం సంతోషంగా ఉంది. తదుపరి మ్యాచ్ కోసం ఎదురు చూస్తున్నాను.'అని బెన్ స్టోక్స్ చెప్పుకొచ్చాడు.371 పరుగుల లక్ష్యచేధనలో భాగంగా 21/0 ఓవర్ నైట్ స్కోర్‌తో చివరి రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్ 82 ఓవర్లలో 5 వికెట్లకు 373 పరుగులు చేసి గెలుపొందింది. బెన్ డకెట్(170 బంతుల్లో 21 ఫోర్లు, సిక్స్‌తో 149) సెంచరీతో చెలరేగగా.. జాక్ క్రాలీ(126 బంతుల్లో 7 ఫోర్లతో 65), జోరూట్(84 బంతుల్లో 6 ఫోర్లతో 53 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించారు.ఈ ఇద్దరూ తొలి వికెట్‌కు 188 పరుగులు జోడించి భారత పతనాన్ని శాసించారు.

# ఆ స్టార్ హీరోయిన్ బాత్రూమ్‌లో నా ఫొటో ఉండేది : సల్మాన్‌ఖాన్




బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. రీసెంట్ డేస్ లో సల్మాన్ ఖాన్ నటించిన సినిమాలు వందకోట్ల మార్క్ ను దాటేశాయి. కాగా హిట్స్, ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేసి మెప్పిస్తున్నారు. ఇటీవలే మురగదాస్ తో కలిసి సికిందర్ అనే సినిమా చేశాడు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఊహించని విధంగా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమాలో రష్మిక మందన్న హీరోయిన్ గా నటించింది. అలాగే కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో నటించింది. ఇప్పుడు సల్మాన్ తన సినిమా పనుల్లో బిజీగా ఉన్నాడు. 50 వయసు దాటినా కూడా సల్మాన్ ఖాన్ పెళ్లి చేసుకోకుండా బ్యాచిలర్ గా ఉన్నాడు. అంతే కాదు ఈమధ్య సల్మాన్ ఖాన్ ను చంపేస్తామని ఓ గ్యాంగ్ బెదిరిస్తున్న విషయం తెలిసిందే.. ఇదిలా ఉంటే తాజాగా సల్మాన్ ఖాన్ కపిల్ శర్మ షోకు గెస్ట్ గా హాజరయ్యాడు. ఈ షోలో ఆయన ఆసక్తికర కామెంట్స్ చేశాడు. ఈ షోలో సల్మాన్ ఖాన్ ఫోటోలను ఫ్లక్సీల్లో, రోడ్డుపక్కన, సెలూన్ షాప్స్ లో ఎలా వాడుకుంటారో ఫోటోలు వేసి చూపించారు. ఈ ఫోటోలకు స్లామం పడిపడి నవ్వుకున్నాడు. అలాగే ఆయన మాట్లాడుతూ హీరోయిన్ కరీనా కపూర్ బాత్రూమ్‌లో కూడా నా పోస్టర్ ఉందని విన్నాను. నేను ఒకసారి వల్ల ఇంటికి కూడా వెళ్లి చూశా.. అప్పుడు ఆమె వయసు 8 ఏళు ్ళ ఉంటాయి. ఆతర్వాత ఆమెకు 15 ఏళ్ళు వచ్చాకా నా పోస్టర్ తీసేసి రాహుల్ రాయ్ పోస్టర్ పెట్టుకుంది అని చెప్పుకొచ్చాడు.



# టాలీవుడ్‌లో కనిపించని బేబమ్మ

ఉప్పెన సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే ఇండస్ట్రీలో సంచలనం సృష్టించింది ఈ వయ్యారి. బ్యాక్ టూ బ్యాక్ హిట్ సినిమాలతో ఆకట్టుకుంది. ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాలతో హ్యాట్రిక్ హిట్స్ ఖాతాలో వేసుకుంది ఈ వయ్యారి. తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ సంపాదించుకుంది. అయితే వరుసగా మూడు హిట్స్ ఖాతాలో వేసుకున్న ఈ వయ్యారి.. ఆ తర్వాత ఆమె కెరీర్ ఊహించని విధంగా మారిపోయింది. వరుసగా హ్యాట్రిక్స్ హిట్స్ అందుకున్న మాచర్ల నియోజకవర్గం, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, మనమే వంటి సినిమాలు వరుస ప్లాపులు పడ్డాయి. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గిపోయాయి. ప్రస్తుతం జస్ట్ ఫర్ ఛేంజ్ చిత్రంతో మలయాళంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాతో అక్కడ బేబమ్మకు మంచి క్రేజ్ వచ్చేసింది. ఇక ఇప్పుడు తమిళంలోనూ అవకాశాలు అందుకుంటుంది. కార్తీ సరసన వా వాతియార్ సినిమాలో నటిస్తుంది. ఇప్పటికే ఈ మూవీ విడుదల కావాల్సి ఉండగా అనుహ్యంగా వాయిదా పడింది. అలాగే తమిళంలో లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ చిత్రంలో నటిస్తుంది. ఈ మూవీ సెప్టెంబర్ 18న అడియన్స్ ముందుకు రానుంది. వీటితోపాటు జీని అనే తమిళంలో చిత్రంలో నటిస్తుంది. ఇవే కాకుండా బేబమ్మకు తమిళంతోపాటు మలయాళంలోనూ మరిన్ని ఆఫర్స్ వస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా మరో క్రేజ్ ఛాన్స్ కొట్టేసింది. పృథ్వీరాజ్ సుకుమార్ రూపొందిస్తున్న ఖలీఫా చిత్రంలో ఈ అమ్మడు కనిపించే ఛాన్స్ ఉన్నట్లు టాక్. 2022లోనే ఈ మూవీ ప్రకటన వచ్చినప్పటికీ .. పృథ్వీరాజ్ వరుస సినిమాలతో బిజీగా ఉండడంతో సినిమా ఆలస్యమయ్యింది. ఇక ఇప్పుడు జూలై నుంచి ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ కానున్నట్లు తెలుస్తోంది.

# గంగూలీ బయోపిక్‌లో రాజ్‌కుమార్ సినిమా ఎప్పుడు ప్రారంభమంటే..





భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ జీవిత చరిత్ర ఆధారంగా ఓ బయెపిక్ రాబోతున్న విషయం తెలిసిందే. ఈ బయెపిక్‌కి సంబంధించి తాజాగా అప్‌డేట్ వచ్చింది. గత కొన్నేళ్లుగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి చర్చలు జరుగుతున్న విషయం తెలిసిందే. గంగూలీ పాత్రలో ఎవరు నటిస్తారనే దానిపై రణ్‌బీర్ కపూర్, ఆయుష్మాన్ ఖురానా వంటి పలువురు నటుల పేర్లు వినిపించాయి అయితే చివరిగా ఆ అవకాశం బాలీవుడ్ నటుడు రాజ్ కుమార్ రావుకి దక్కింది. గంగూలీ బయోపిక్‌లో రాజ్ కుమార్ రావుని చిత్రయూనిట్ ఖరారు చేసినట్లు తెలుస్తుంది. దీనిపై అధికారిక ప్రకటన రావడమే తరువాయి. మరోవైపు ఈ ప్రాజెక్ట్‌గురించి సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ, తన బయోపిక్ పనులు వేగంగా జరుగుతున్నాయని, 2026 జనవరిలో షూటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. అదే ఏడాది డిసెంబర్‌లో సినిమా విడుదల కావచ్చని కూడా ఆయన పేర్కొన్నారు. రాజ్‌కుమార్ రావు తన పాత్రను పోషించడం పట్ల తాను సంతోషంగా ఉన్నానని, సినిమాకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని గంగూలీ చెప్పారు. రాజ్‌కుమార్ రావు కూడా ఈ పాత్రపై తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. గంగూలీ గారి బయోపిక్‌లో నటించడం అనేది చాలా పెద్ద బాధ్యత. కాస్త ఆందోళనగా ఉంది,కానీ చాలా సరదాగా కూడా ఉంటుందని అనుకుంటున్నాను" అని ఆయన తెలిపారు. గంగూలీ బెంగాలీ కావడంతో, ఆ భాషను నేర్చుకుంటున్నానని, తన భార్య పత్రలేఖ (ఆమె బెంగాలీ) సహాయం తీసుకుంటున్నానని రాజ్‌కుమార్ రావు వెల్లడించారు. ఇది పాత్రకు మరింత సహజత్వాన్ని తీసుకువస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విక్రమాదిత్యమోత్వానే దర్శకత్వంలో, లవ్ ఫిల్మ్స్ పతాకంపై ఈ చిత్రం నిర్మితం కానుంది. ఈ బయోపిక్‌లో గంగూలీ బాల్యం, క్రికెట్ ప్రస్థానం, కెప్టెన్‌గా ఆయన ఎదుర్కొన్న ఒడిదుడుకులు,వ్యక్తిగత జీవితంలోని కీలక ఘట్టాలను చూపించనున్నారు. రాజ్‌కుమార్ రావు వంటి విలక్షణ నటుడు గంగూలీ పాత్రలో నటించడం సినిమాపై అంచనాలను పెంచుతోంది. గంగూలీక్రికెట్ కెరీర్ విషయానికి వస్తే.. భారత్ తరపున అతడు 113 టెస్టులు మరియు 311 వన్డేలు ఆడాడు. లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ అయిన గంగూలీ అంతర్జాతీయ కెరీర్‌లో అన్ని ఫార్మాట్లలో కలిపి 18,575 పరుగులు చేశాడు. 2008లో క్రికెట్ నుంచి రిటైర్ అయిన అనంతరం బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా.. తరువాత భారత క్రికెట్ నియంత్రణ మండలిఅధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించాడు.

# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న మంచు విష్ణు

ప్రముఖ సినీ నటుడు, నిర్మాత మంచు విష్ణు 12 జ్యోతిర్లింగాల దర్శన యాత్రను పూర్తి చేశారు. ఈ యాత్రలో భాగంగా 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం మల్లికార్జున స్వామిని బుధవారం దర్శించుకున్నారు. ఈ విషయాన్ని మంచు విష్ణు తన సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కన్నప్ప. మంచు ఫ్యామిలీ ప్రెస్టీజియస్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు నటుడు మంచు విష్ణు. భక్తిరస చిత్రంగా రాబోతున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. మంచు విష్ణు గత కొంతకాలంగా దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న జ్యోతిర్లింగాలను సందర్శిస్తూ వస్తున్నారు. ఈ యాత్రలో భాగంగా ఆయన కేదార్‌నాథ్, రామేశ్వరం, సోమనాథ్ వంటి పుణ్యక్షేత్రాలను సందర్శించారు. ఇక 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకోవడంతో ఆయన 12 జ్యోతిర్లింగాల యాత్ర పూర్తయింది. తాజాగా ఈ విషయాన్ని మంచు విష్ణు వెల్లడించారు. శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయంలో దర్శనం పూర్తవడంతో, పన్నెండు జ్యోతిర్లింగాలను దర్శించుకోవాలన్న తన కోరిక నెరవేరిందని విష్ణు ఆనందం వ్యక్తం చేశారు. "నా మనసు నిండిపోయింది. నా ఆత్మ ఆశీర్వదించబడినట్లు అనిపిస్తుంది. జీవితం ప్రస్తుతం సానుకూలత, కృతజ్ఞత మరియు శాంతితో నిండి ఉంది" అని ఆయన ట్వీట్ చేశారు. జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న 'కన్నప్ప' చిత్రం తన హృదయానికి చాలా దగ్గరైనదని, ఈ సినిమా కథ తాను ప్రస్తుతం అనుభవిస్తున్న స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. హర్ హర్ మహాదేవ్! అంటూ ఆయన తన ఎక్స్ ఖాతాలో రాసుకోచ్చారు.



# సుమంత్ సినిమాను మెచ్చుకున్న మహేశ్



మహేష్ బాబు ఎంత పెద్ద స్టార్ హీరోనో అంతే మంచి మనిషి.. సాయంలోనే కాదు తన సినిమాలతో పాటు పక్కవారి సినిమాలను కూడా ఎంతో సపోర్ట్ చేస్తూ ఉంటారు. చిన్న సినిమా పెద్ద సినిమా అని తేడా లేకుండా తన సపోర్ట్ అందిస్తూ ఉంటారు. ఇప్పటికే మహేష్ బాబు ఎన్నో సినిమాల టైటిల్స్, టీజర్లు, సాంగ్స్ ను రిలీజ్ చేశారు. అలాగే తాను చూసిన సినిమా ఏదైనా మంచిగా అనిపిస్తే వెంటనే సోషల్ మీడియా వేదికగా ఆ సినిమా టీమ్ కు అభినందనలు తెలుపుతారు మహేష్. ఈ క్రమంలోనే ఇప్పుడు ఆయన ఓ ఎమోషనల్ డ్రామా పై ప్రశంసలు కురిపించారు. ఇటీవలే కుబేర సినిమా పై ప్రశంసలు కురిపించిన మహేష్ తాజాగా మరో సినిమాను అభినందిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ సినిమా ఏ దంటే.. ఇటీవల విడుదలై మంచి రెస్పాన్స్ సొంతం చేసుకున్న సినిమాల్లో అనగనగ సినిమా ఒకటి. సుమంత్, కాజల్ చౌదరి జంటగా నటించిన ఈ సినిమా ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కింది. ఈ సినిమాలో సుమంత్ తన నటనతో ఆకట్టుకున్నాడు. ఈ సినిమా డైరెక్ట్ గా ఓటీటీలో విడుదలైంది. తండ్రి కొడుకు మధ్య ఉండే ఎమోషనల్ బాండ్ ను చక్కగా చూపించారు. ఈ సినిమా చూసిన ప్రేక్షకులు తమ అభిప్రాయాన్ని ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా తెలిపారు. తాజాగా మహేష్ బాబు కూడా ఈ సినిమా పై ప్రశంసలు కురిపించాడు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685